# అభివృద్ధి పనులలో పురోగతి ఉండాలి

**కలెక్టర్ ఎస్. వెంకట్‌రావు**



2లో...

నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 11, మార్చి 2023 | 16 పేజీలు

# నిలిచిన.. నిధులు

- అర్ధాంతరంగా నిలిచిన ఇండ్ల నిర్మాణాలు
- 15 ఏండ్లు గడుస్తున్నా అందని బిల్లులు
- తెలంగాణ ప్రభుత్వ ఇండ్ల పథకాలపైనా అన్నీ అనుమానాలే



**గుండాల, ప్రభాతవార్త :** ప్రభుత్వాలు మారుతున్న నేపథ్యంలో ఇండ్ల పథకాల రూపురేఖలు సైతం పూర్తిగా మారుతున్నాయి. పథకాలు మారడంతో పాత పథకాల బిల్లులు మధ్యలోనే ఆగిపోతున్నాయి. ప్రభుత్వ ఇండ్ల పథకంలో చేరి ఇండ్లు నిర్మించుకుంటున్న లక్షలాది పేదలు ఈ పథకంలో పూర్తిగా నిధులు అందకపోవడంతో తీవ్ర నిరాశ చెందుతున్నారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వం గుడిసె లేని గ్రామాలుగా తీర్చి దిద్ది గృహ నిర్మాణ పథకం కింద ఇండ్లు నిర్మించాలనే బృహత్కర లక్ష్యంతో ఇందిరమ్మ పథకానికి శ్రీకారం చుట్టింది. ఈ పథకం కింద పలు దఫాలు ఇండ్లు మంజూరు చేసింది. దశల వారీగా ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్నా బిల్లులు అందక ఏండ్ల తరబడి లబ్ధిదారులు నలిగిపోతున్నారు.

ఇండ్ల నిర్మాణంలో భాగంగా గత ప్రభుత్వం మూడు, నాలుగు దశలో బిల్లులు మంజూరు చేసే పథకం ప్రభుత్వ పాలకులు మారడంతో ఇందిరమ్మ బిల్లులు అటకెక్కినట్లు అయ్యింది. 2007 సంవత్సరంలో నుండి దశల వారీగా లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు చేస్తున్న నిర్దేశించిన మేరకు నిధులు

2లో..

# కలవరపెడుతున్న హెచ్3ఎన్2 వైరస్

- ఆందోళన చెందుతున్న ప్రజలు
- వైరస్ సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలంటున్న డాక్టర్లు



**నడిగూడెం, ప్రభాతవార్త** వరుస వైరస్‌ల వ్యాప్తితో జనం ఆందోళన చెందుతున్నారు. 2020 జనవరి నుండి రెండు సంవత్సరాల పాటు కరోనా వేరియెంట్‌ల బారిన పడి ఇబ్బందులు ఎదుర్కొన్న జనం ఇప్పుడిప్పుడే ఉపశమనం పొందుతున్నారు. కరోనా, ఆల్ఫా, బీటా, ఒమిక్రాన్ తదితర వైరస్‌లతో ఎంతో మంది మృత్యువాత పడగా మరెంతో మంది వేలాది రూపాయలు వెచ్చించి చికిత్సలు చేయించుకుని వైరస్‌ల బారి నుండి గట్టెక్కారు. ఎన్నో జాగ్రత్తలు తీసుకున్న నేపథ్యంలో తిరిగి ఆరోగ్యాలు కుదుట పడ్డాయి. గత 10 మాసాలుగా ప్రశాంతంగా ఉంటూ ఎవరి పనిలో వారు నిగమ్నమయ్యారు. ఈ విద్యా సంవత్సరం విద్యార్థులకు కూడా ఎలాంటి ఆటంకాలు లేకుండా ఆఫ్‌లైన్ తరగతులు పూర్తి స్థాయిలో నిర్వహించి వార్షిక పరీక్షలకు సిద్ధం చేశారు. ఈ నేపథ్యంలో మరో వైరస్ వ్యాపిస్తుండడంతో జనం బెంబేలెత్తుతున్నారు. హెచ్3ఎన్2 అనే మరో వైరస్ వ్యాప్తి ప్రజలను ఆందోళనకు గురి చేస్తుంది. ఈ ఫ్లూ వ్యాపించడం ప్రజలకు సవాలుగా

2 లో..



2లో...

# 16,17,18 తేదీలలో రాజీవ్ స్వగృహ ప్లాట్లకు ప్రత్యక్ష వేలం

**కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**

**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :** నార్కట్‌పల్లి మండలం ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో ఎం.జి. యూనివర్సిటీ ఎదురుగా ఉన్న రాజీవ్ స్వగృహ శ్రీవల్లి టౌన్‌షిప్‌లో మూడు విడతల వేలం తర్వాత మిగిలిన ఓపెన్ ప్లాట్లు, పాక్షిక నిర్మాణ గహాలకు నాల్గవ విడత ప్రత్యక్ష వేలం ఈనెల 17,18,19 తేదీలలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణా రెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలో ఉదయాదిత్య భవన్‌లో ఈ నెల 16 నుండి 18 వరకు



# వన నర్సీల నిర్వహణలో అలసత్వం వహించవద్దు

**-అదనపు కలెక్టర్ కుష్బూగుప్తా**

**మిర్యాలగూడ రూరల్, మార్చి 10 ప్రభాతవార్త** తెలంగాణకు హరితహారంలో భాగంగా మొక్కలు అందించే వననర్సీల నిర్వహణలో అలసత్వం ప్రదర్శించవద్దని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుష్బూగుప్తా అన్నారు. 2లో..




2లో...

# ప్రభుత్వ పథకాలపై కలెక్టర్‌ల బృందం అధ్యయనం

**తిరుమలగిరి 10 ప్రభాతవార్త** తిరుమలగిరి మండలంలోని బండ్లపల్లి గ్రామపంచాయతీలో ఈ నెల 4 నుండి 10 వరకు తెలంగాణ ప్రభుత్వ పథకాల అమలు తీరు గ్రామ ప్రజల స్థితిగతులపై కలెక్టర్ల బృందం అధ్యయనం చేశారు.

# నిలిచిన నిధులు

(మొదటి పేజీ తరువాయి..)

సమకూరాయి. ప్రభుత్వం, పాలకులు మారడంతో పురోగతిలో ఉన్న ఇండ్ల నిర్మాణాలను అనేక మంది లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకుని అధికారుల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నా కనికరం చూపే నాధుడే కరువ్వవడంతో లబ్ధిదారులు తీవ్ర ఆందోళనకు గురువుతన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో లక్షలాది మంది లబ్ధిదారులు ఇందిరమ్మ పథకంలో ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించి నిర్మాణ దశల మేరకు ఇప్పటి ప్రభుత్వ హయాంలో బిల్లులు పొందారు. 2014లో అధికారంలోకి వచ్చిన నాటి తెలంగాణ, నేటి భారత రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ పథకం లబ్ధిదారులకు బిల్లులు చెల్లించడానికి నిరాకరించి పూర్తిగా చేతులెత్తేసింది. ఫలితంగా అనేకమంది లబ్ధిదారులు తీవ్ర నిరాశ నిస్పృహలకు లోనవుతున్నారు. ఇదిలా ఉంటే ఈ పథకాన్ని కింద వివిధ ధశలో ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారుల బిల్లులు రికార్డు చేయాల్సిన అధికారులను బిఆర్ఎస్ ప్రభుత్వం వివిధ శాఖలో విలీనం చేసి గృహనిర్మాణ శాఖను పూర్తిగా ఎత్తేసింది. తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో దిక్కుతోచని సుడిగుండంలో కొట్టుకుట్టాడుతున్నారు. గత 9 ఏండ్ల క్రితం అధికారంలోకి వచ్చిన నేటి బిఆర్ఎస్ ప్రభుత్వం అట్టహాసంగా ప్రారంభించిన డబుల్‌బెడ్‌రూం పథకం సైతం కొద్ది మందికే పరిమితం అయ్యింది. డబుల్‌బెడ్‌రూం పథకాన్ని అటకెక్కించి ఆ పథకం స్థానంలో గృహలక్ష్మి పథకాన్ని తెరపైకి తీసుకువస్తూ ప్రతి లబ్ధిదారుడికి సుమారు రూ.3లక్షల ఆర్థిక సహాయం అందించేందుకు శ్రీకారం చుట్టబోతుంది. ఈ పథకం నిధులు కూడా నిర్మాణ దశలను అనుసరించి దశల వారీగా నిధులను మంజూరు చేసే అవకాశాలు కల్పిస్తున్నాయి. ఫలితంగా ఈ పథకంపై కూడా ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కేవలం 6 నెలలు మాత్రమే ప్రస్తుత ప్రభుత్వం అధికారంలో ఉండనుంది. ఈ సమయంలో కొత్త ఇండ్ల పథకం మరో ఇందిరమ్మ పథకంగా మారుతుందోనని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వాస్తవంగా పాలకులు మారినా, ప్రభుత్వాలు మారినా గత ప్రభుత్వ హయాంలో పురోగతిలో ఉన్న అభివృద్ధి పనులను, ఇండ్ల పథకాలను పూర్తి చేయాల్సిన బాధ్యతను విస్మరిస్తుండడంతో ప్రస్తుత ఇండ్ల మంజూరు పథకంపై నీలి నీడలు కమ్ముకున్న వాతావరణం కనిపిస్తుంది. వాస్తవంగా 2007 జనవరి మాసం నుండి అక్టోబర్ 21 2018లోపు గత ప్రభుత్వం హయాంలో ఇందిరమ్మ పథకంలో వివిద దశలో ఎన్ని ఇండ్లు మంజూరయ్యాయి. వాటి కింద ఎంతమంది ఏఏ దశలలో ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్నారో పూర్తి గణంక నివేదికలను సేకరించి తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ వెబ్‌సైట్‌లో పొందుపరిచారు.

ఇందులో ఉమ్మడి నల్గొండ జిల్లాలో రూ.2,30,336 ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేస్తే అందులో 54,967 ఇండ్లు వివిధ దశలో పురోగతిలో ఉన్నట్లు అధికారుల గణంకాలు వెల్లడిస్తున్నాయి. ఇందులో 9385 బిబీఎల్, 25215 బిఎల్, 7499 ఇండ్లు ఎల్ఎల్, 12868 ఆర్ఎల్, 177932 ఇండ్లు ఆర్స్ లెవెల్ ఉన్నట్లు, అక్టోబర్ 21, 2018లో అధికారులు తయారుచేసిన గణంకాలు వెల్లడిస్తున్నాయి. కాగా ఆనాడు బిబిఎల్ స్థానంలో బిబిఎల్, బిఎల్, ఎల్ఎల్, ఆర్ఎల్ లెవెల్స్ ఉన్న ఇండ్ల నిర్మాణాలు నూటికి 90 శాతం మంది లబ్ధిదారులు నేడు గ్రామంలో పూర్తి చేసిన వాతావరణం కనిపిస్తుంది. అయినా గత 9 ఏండ్లుగా నూతనంగా ఏర్పడ్డ నాటి టిఆర్ఎస్ .. నేటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఒక్క లబ్ధిదారుడికి ఇందిరమ్మ పథకంలో ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న నయా పైసా బిల్లులు అందించిన దాఖలాలు కనిపించలేదు. గుండాల మండలంలోని వంగాల గ్రామానికి చెందిన రచ్చబండ స్కీం కింద చిట్టలపెళ్ళి సాలమ్మ, భర్త నర్సయ్య పేరున ఇండ్లు మంజూరైతే సదరు లబ్ధిదారురాలికి రూ.36,900లు మాత్రం చెల్లించింది. వాస్తవంగా ఆమె ఇండ్లు నిర్మాణం పూర్తి చేసుకుని ఏండ్లు గడిచిపోతుంది. అదే కోవలో తుర్కలాశాపురం గ్రామానికి చెందిన ఇందిరమ్మ మూడవ దశ పథకంలో దామెర మంజుల అనే లబ్ధిదారులకు ఇండ్లు మంజూరైతే కేవలం బిఎల్ నిర్మాణానికే బిల్లులు చెల్లించి చేతులు దులుపుకుంది. సదరు లబ్ధిదారులు ఇండ్లు పూర్తి పూర్తి చేసుకుని ఏండ్లు గడిచిపోతున్నా నయా పైన అందిన దాఖలాలు లేవు. అలాగే ఇదే గ్రామానికి చెందిన జక్కుల మల్లమ్మకు రచ్చబండ పథకంలో ఇండ్లు మంజూరైతే ఇంటి నిర్మాణం పూర్తి చేసిన నయా పైస బిల్లు అందించిన దాఖలాలు లేవు. వాస్తవంగా ఇందిరమ్మ పథకంలో ఇండ్లు మంజూరైన బీసీ, జనరల్, మైనార్టీ వర్గాలకు 70వేలు, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాల లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకుంటే రూ.1 లక్ష ఆర్థిక సహాయం ప్రభుత్వం నుండి అందేది. ఏండ్లు గడిచి పోయి నేతలు మారుతున్నా గృహ నిర్మాణ లబ్ధిదారుల గోస తీరక అల్లాడుతున్నారు. ఇప్పటికైనా అక్టోబర్ 21, 2018లోపు నాటి టిఆర్ఎస్, నేటి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారుల పర్యవేక్షణలో సేకరించిన గణంకాల్లో జాబితాల్లో పేరు ఉండి ఇండ్లు నిర్మించిన లబ్ధిదారులందరికి నిర్మాణ దశల మేరకు బిల్లులు చెల్లించి త్వరలో నూతనంగా ప్రారంభించబోయే గృహలక్ష్మి పథకంలో అనుమానాలు తలెత్తకుండా ప్రభుత్వం ఏ మేరకు స్పష్టత నిస్తుందో వేచి చూడాల్సిందే.

# అభివృద్ధి పనులలో పురోగతి ఉండాలి

## కలెక్టర్ యస్. వెంకట్‌రావు

మోతె, మార్చి 10, ప్రభాతవార్త: అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ యస్. వెంకట్‌రావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండల కేంద్రంలోని తాహశీల్దార్ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రెండు పడకల గదులు ఇల్లు, అంగన్వాడీ కేంద్రాలు, పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలను ఆకస్మికంగా తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న పలు పథకాలను ప్రజలకు అందేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. తాసిల్దార్ కార్యాలయంలో తనిఖీలో భాగంగా ధరణీ, ల్యాండ్ బ్యాంకింగ్, పెండింగ్ స్టాట్స్ తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. వేసవి దృష్ట్యా ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రతి జిపి పరిధిలో మొక్కల సంరరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో జ్వరాలు, ఇతర సమస్యలు ఉత్పన్నమైతే వైద్యాదికారులు అందుబాటులో ఉండి సత్వర చర్యలు చేపట్టాలని అలసత్వం చూపే అధికారులు, సిబ్బందిపై చర్యలు తప్పవని ఆదేశించారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులతో కలెక్టర్ మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఆయా కార్యాలయాలలో రికార్డులను పరిశీలించారు. విబలాపురం గ్రామంలో మెలా పల్లె ప్రకృతి వన్నాన్ని పరిశీలించారు. రెండు పడకల ఇల్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పి. యాదగిరి, ఎంపీడీఓ వెంకటాచారి, ఎంపీఈఓ హరిసింగ్, జిపి సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు.

# కలవరపెడుతున్న హెచ్3ఎన్2 వైరస్

(మొదటి పేజీ తరువాయి..)

మారింది. హెచ్3ఎన్2 వైరస్‌తో అంతగా ప్రమాదం ఉండదని డాక్టర్లు చెబుతున్నప్పటికీ ప్రజలు మాత్రం ఆందోళన చెందుతున్నారు. వాతావరణ పరిస్థితులను బట్టి వైరస్ రూపాంతరం చెందుతుందని జాగ్రత్తలు తీసుకుంటే నియంత్రించవచ్చని వైద్యాధికారులు అంటున్నారు. జ్వరం, జలుబు, దగ్గు, తలనొప్పి, కళ్ల మంటలు, వాంతులు, శ్వాసకోశ సమస్యలు, విరేచనాలు తదితర సమస్యలు ఏర్పడడంతో మెరుగైన చికిత్స నిమిత్తం భాదితులు ఆసుపత్రులకు వెళ్లక తప్పడం లేదు. ఈ వైరస్ ఒకరి నుండి మరొకరికి వ్యాపిస్తుందని డాక్టర్లు పేర్కొంటున్నారు. వైరస్ సోకిన వ్యక్తి తుమ్మడం ద్వారా మరో వ్యక్తికి సోకి వారం, పది రోజుల పాటు ఇబ్బందులు పడక తప్పడం లేదు. దీంతో ఆసుపత్రులకు వెళ్లే వారి స ంఖ్య పెరుగుతుంది. వాస్తవంగా చలిగా ఉన్న ప్రదేశంలో ఈ వైరస్ విస్తరిస్తుందని డాక్టర్లు పేర్కొంటున్నారు. అయితే వేసవిలో వ్యాప్తి చెందడం అందరినీ కలవరపెడుతుంది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో డాక్టర్లు ఇప్పటికే ఈ వైరస్‌ను గుర్తించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచిస్తున్నారు. దీంతో మరిన్ని ప్రాంతాలకు విస్తరిస్తుందేమోనని ఆందోళన చెందుతున్న జనం జాగ్రత్తలు తీసుకోవడం ప్రారంభించారు. ఏ మాత్రం సదరు వైరస్ లక్షణాలు కనిపించినా డాక్టర్లను సంప్రదిస్తున్నారు. వైరస్ రూపాంతరాలు విచిత్రంగా ఉంటున్నాయని ప్రజలు అంటున్నారు. పగటి ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండడం, రాత్రి అవగానే వాతావరణం ఒక్కసారిగా చల్లబడడం వైరస్ వ్యాప్తికి కారణాలుగా పేర్కొంటున్నారు. రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారికి కూడా హెచ్3ఎన్2 వైరస్ త్వరగా వ్యాప్తి చెందుతుందని డాక్టర్లు అభిప్రాయపడుతున్నారు. నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు. జనం గుమిగూడి ఉండే ప్రదేశాల్లో ఉండకూడదు. మాస్కులు విధిగా ధరించాలి. చేతులు శుభ్రంగా కడుక్కోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. రోగ నిరోధకశక్తి తక్కువగా ఉన్న వారికి ఈ వైరస్ సోకుతున్నందున యాంటీ బయాటిక్స్ ఎక్కువగా వాడవద్దంటున్నారు. వైరస్ తీవ్రత ఉంటుందని ఐసిఎంఆర్ పేర్కొంటుంది. నిర్లక్ష్యం వహిస్తే న్యుమోనియాకు గురి కాక తప్పదంటున్నారు. ఏది ఏమైనప్పటికీ పలుచోట్ల వైరస్ వ్యాపిస్తుండడంతో గ్రామాల్లో ప్రజలు అప్రమత్తమవుతున్నారు. వైరస్ వ్యాప్తితో పాట ు ప్రచారం కూడా జరుగుతుండడంతో తగిన జాగ్రత్తలు తీసుకునే పనిలో వైరస్ దరి చేరకుండా చూసుకుంటున్నారు.

# 16,17,18 తేదీలలో రాజీవ్ స్వగృహ ప్లాట్లకు ప్రత్యక్ష వేలం

(మొదటి పేజీ తరువాయి..)

నిర్వహించనున్న ప్రత్యక్ష వేలం సందర్భంగా అవగాహన నిమిత్తం శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్‌లో నిర్వహించిన ప్రి బిడ్ సమావేశంలో జిల్లా కలెక్టర్ టి. వినయ్‌కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ స్వగృహ శ్రీవల్లి టౌన్‌షిప్‌లో రహదారులు, విద్యుత్, డ్రైనేజీ ఇతర సౌకర్యాలు కల్పనకు పనులు ప్రారంభమైనట్లు తెలిపారు. ప్రైవేట్ ప్లాట్లు, లేఔట్లలో తీసుకున్నట్లయతే అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఉంటుందని రాజీవ్ స్వగృహ శ్రీవల్లి టౌన్‌షిప్ లేఅవుట్ పూర్తిగా ప్రభుత్వమే చేస్తున్నందున ఎలాంటి అనుమానాలు, సందేహాలు అవసరం లేదని ఈ ప్లాట్లపై ఏవైనా సమస్యలు వచ్చినట్లయితే ప్రభుత్వమే వాటి భాద్యత తీసుకుంటుందని ఆయన తెలిపారు. ప్రైవేట్, ప్రభుత్వ ఉద్యోగాలు, వ్యాపారాలు బాగా ఆలోచించి ఈ ప్లాట్లను కొనుగోలు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఓపెన్ ప్లాట్లు, పాక్షిక నిర్మాణ గృహాలు తీసుకోవాలనుకునే వారు స్వయంగా సందర్శించవచ్చని ఆయన తెలిపారు. ప్లాట్లు, గృహాల కొనుగోలుకు ఎస్‌బిఐ, ఐసిఐసిఐ బ్యాంకులు కూడా నిబంధనల మేరకు గృహ నిర్మాణ రుణం, పర్సనల్ రుణం మంజూరు చేయనున్నట్లు తెలిపారు. 16,17,18 తేదీలలో వేలం సందర్భంగా బ్యాంక్‌లు రుణం మంజూరుకు ప్రత్యేక కౌంటర్‌లు కూడా ఏర్పాటు చేయాలని లీడ్ మేనేజర్‌ను కలెక్టర్ ఆదేశించారు. కాగా రాజీవ్ స్వగృహ శ్రీవల్లిటౌన్‌షిప్‌లో 133 ఓపెన్ ప్లాట్‌లు, 253 పాక్షిక నిర్మాణ గృహాలకు మార్చి 16,17,18 తేదిలలో నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉదయాదిత్యభవన్‌లో భౌతిక వేలం నిర్వహించడం జరుగుతుంది. ఈప్లాట్లు, గృహాలు 100 చదరపు గజాలు మొదలుకొని, 266 చదరపు గజాల వరకు ఉన్నాయి. వీటికి కనీస ధర ఓపెన్ ప్లాట్‌కు చదరపు గజంకు రూ. 6వేలు, పాక్షిక నిర్మాణ గృహాలకు నిర్మాణ దశను బట్టి చదరపు గజం రూ. 6వేల నుండి రూ. 10వేల 500లు నిర్ణయించినట్లు తెలిపారు. ఈ ప్లాట్‌లకు నిర్వహించే ప్రత్యక్ష వేలంలో పాల్గొనే వారు ధరవాత్తు కింద రూ. 10వేలు చెల్లించాలని కలెక్టర్ తెలిపారు. ఈ లేఅవుట్లు పూర్తిగా ప్రభుత్వ ఆధ్వర్యంలో రూపొందించి, అనుమతించిన లేఅవుట్లని, ఎలాంటి చిక్కులుగాని, వివాదాలు కానీ లేవని, బహుళ ప్రయోజనాలు ఉన్న ప్లాట్‌లని తెలిపారు. నార్కట్‌పల్లి మండల ఎల్లారెడ్డి గూడెంలో గ్రామంలో నార్కట్‌పల్లి, అద్దంకి స్టేట్ హైవే 2ను ఆనుకొని మహాత్మాగాంధీ యూనివర్సిటీ ఎదురుగా ప్రక్కనే కొత్తగా అభివృద్ధి చేసిన కాలనీలు వున్నట్లు , 12వ పోలీస్ బెటాలియన్ దగ్గర వుందని, నల్లగొండ ఐ.టి.హబ్‌కు 6 కి.మీ దూరంలో నేషనల్ హైవే 65కు 8 కి.మీ దూరంలో కామినేని ఆస్పత్రి మెడికల్ కళాశాలకు 8కి.మీ దూరంలో, నల్లగొండ జిల్లా కేంద్రంకు 10 కి.మీ దూరంలో ముఖ్యమైన ప్రాంతలో ఈ ఓపెన్ ప్లాట్లు, గృహాలు ఉన్నాయని అన్ని వసతులతో, అంతర్గత రహదారుల నిర్మాణం, వీధి దీపాలు అన్ని ఏర్పాట్లు చకచకా జరుగుతున్నట్లు ప్రణాళిక బద్దంగా ఈ లేఅవుట్‌లు, డిటిసిపి నిబంధనల ననుసరించి ప్రభుత్వమే అభివృద్ధి చేస్తుందని తెలిపారు. అన్ని వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9154339209కు సంప్రదించవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ ఖుష్బూగుప్తా, అధనపు కలెక్టర్ (రెవిన్యూ) భాస్కర్‌రావు, గృహ నిర్మాణ పి.డి.రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వననర్సీల నిర్వహణలో అలసత్వం వహించవద్దు

(మొదటి పేజీ తరువాయి..)

మిర్యాలగూడ మండలంలోని తక్కెళ్లపాడ్, యాద్గార్‌పల్లి గ్రామాల్లో నిర్వహిస్తున్న వననర్సరీలను శుక్రవారం ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ వననర్సరీల్లో నిర్థేశిత మొక్కల పెంపకంలో నూరుశాతం మొలకెత్తె విత్తనాలను వాడాలని, బ్యాగ్‌పిల్లింగ్‌తో పాటు మొక్కల సంరక్షణకు వనసేవలు విధిగా పనిచేసేలా చూడాలన్నారు. ప్రతి గ్రామపంచాయతీల్లో వందమంది తగ్గకుండా ఉపాధి హామీ పనులను కూలీల డిమాండ్‌కు అనుగుణంగా పనులు కల్పించాలన్నారు. ఉపాధి హామీలో కేంద్ర ప్రభుత్వ మార్గదర్శలకు అనుగుణంగా మస్టర్ నిర్వహణ చేపట్టాలని అదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ వీరారెడ్డి, ఇసి కళావతి, టిఎలు రాజేశ్వరి, పురుషోత్తం, రేణుక, సర్పంచులు దుండిగాల యాదమ్మశ్రీనివాస్‌ముదిరాజ్, చౌగాని బిక్షంగౌడ్, కార్యదర్శులు విజయ్‌కుమార్, పాక రాజశేఖర్‌యాదవ్, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ పథకాలపై కలెక్టర్‌ల బృందం అధ్యయనం

గ్రామాలలో అమలవుతున్న తెలంగాణ రాష్ట్ర సంక్షేమ పథకాలు అధ్యయనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో బండ్లపల్లి గ్రామంలో వారం రోజుల పాటు అధ్యయనం చేసిన కలెక్టర్ల బృందం సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత, తహసీల్దార్ రమణరెడ్డి, ఎంపిఓ మారయ్య, కార్యదర్శి నాగరాజు, జూనియర్ అసిస్టెంట్ శిల్పిక, రణధీర్‌రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించాలి


నడిగూడెం, మార్చి 10 (ప్రభాతవార్త



ప్రభుత్వ ఉద్యోగులు విధుల పట్ల నిర ల్యక్షం వహించకుండా సమయపాలన పాటించాలని కోదాడ ఆర్డీవో కిషోర్‌కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం, బాలుర ఉన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, నర్సరీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిహెచ్‌సిలో ఓపి, డాక్టర్లు, సిబ్బంది వివరాలను, మెడిసిన్ సరఫరా తదితర అంశాలను తెలుసుకున్నారు. ఓపి పెరిగిందని డాక్టర్లు పేర్కొన్నారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, సౌకర్యాలు తదితర అంశాలను పరిశీలించారు. మరుగుదొడ్లు సరిపడా ఉన్నాయా అనే విషయమై ఆరా తీశారు. మధ్యాహ్న భోజనాన్ని, నర్సరీని తనిఖీ చేశారు. నర్సరీలో ఏ ఏ రకాల మొక్కలు పెంచుతున్నారో తెలుసుకున్నారు. ఉన్నత పాఠశాలలో తరగతి గదిలో విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. వారి నాలెడ్జ్‌ను తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో ఎంత మంది చిన్నారులు ఉన్నారో తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగేశ్వరరావు, ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు సామినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి ఎనలేని కృషి

నడిగూడెం, మార్చి 10 (ప్రభాతవార్త



మండలంలోని చాకిరాల మాజీ సర్పంచ్ యాతాకుల యాదనాయకుం ప్రథమ వర్ధంతిని శుక్రవారం గ్రామంలో నిర్వహించారు. కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ యాదనాయకం విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు. సర్పంచ్‌గా ఆయన గ్రామాభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు. గ్రామాభివృద్ధితో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించారన్నారు. రోడ్లు, విద్యుత్, మురుగు కాలువలు, ఇళ్ల మంజూరు, ఇంటింటికి తాగు నీటి సౌకర్యం తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేశారన్నారు. ఆయన మృతి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, సింగిల్‌విండో చైర్మన్ పుట్ట రమేష్, సర్పంచ్‌లు దేవబత్తిని వెంకటనర్సయ్య, వీరస్వామి, టిఆర్ఎస్ నాయకులు నర్సిరెడ్డి, నాగేశ్వరరావు, కోటిరెడ్డి, ప్రసాద్, వెంకటనారాయణ, శేషు, ఖదీర్, రామారావు, ఫిరోజ్, మొగలగాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## త్రిపురవరంలో కంటి వెలుగు శిబిరం ప్రారంభం

అనంతగిరి, మార్చి 10 (ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం పేదల జీవితాల్లో వెలుగులు నింపుతుందని ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని త్రిపురవరంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంధత్వరహిత తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కెసిఆర్ కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ప్రజలు కంటి పరీక్షలను నిర్లక్ష్యం చేయకుండా సరైన చికిత్సలు చేయించుకుని మందులు, అద్దాలు పొంది కంటి సమస్యలను దూరం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ, ఎంపిటిసి, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రి భాయి పూలే వర్ధంతి

నడిగూడెం, మార్చి 10 (ప్రభాతవార్త



మండల కేంద్రమైన నడిగూడెంలో సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం సావిత్రి భాయి పూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న, నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా విద్యాభివృద్ధికి ఆమె చేసిన కృషి ఎనలేనిదన్నారు. సంఘ సంస్కర్తగా ఎన్నో కార్యక్రమాలను చేపట్టి అమలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వల్లెపు శ్రీనివాస్, వెంకన్న, యల్లయ్య, లక్ష్మి, కవిత తదితరులు పాల్గొన్నారు. బృందావనపురం గ్రామంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉత్తమ అంగన్‌వాడీ టీచర్‌గా ఎంపికైన కంభంపాటి రాణిని సావిత్రిభాయి పూలే వర్ధంతి సందర్భంగా నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్, మండల అధ్యక్షుడు యల్లయ్య, కన్వీనర్ అంజి, రాంబాబు, వేలాద్రి, నాగేశ్వరరావు, ప్రవీణ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యసాధనకు కృషి చేయాలి

నడిగూడెం, మార్చి 10 (ప్రభాతవార్త



మండలంలోని తెల్లబెల్లి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు శుక్రవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ వి. శరత్‌బాబు మాట్లాడుతూ విద్యార్థులు అనుకున్న లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు. క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను చేరు కోవాలన్నారు. పదవ తరగతిలో అందరూ ఉత్తీర్ణులై పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ లింగయ్య, ఉపాధ్యాయులు రామారావు, లక్ష్మీనర్సయ్య, ఖాసిం, రామాంజలిదేవి, చంద్రకళ, వెంకటరమణ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వీగిపోయిన అవిశ్వాస తీర్మానం

అనంతగిరి, మార్చి 10 (ప్రభాతవార్త



మండల పరిధిలోని గొండ్రియాల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ నెలకుర్తి ఉషారాణిపై డైరెక్టర్లు పెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయినట్లు జిల్లా సహకార శాఖ అధికారి శ్రీధర్ తెలిపారు. జనవరి 16, 2023న 10 మంది డైరెక్టర్లు అవిశ్వాస తీర్మానం కోరుతూ డీసీవోకు ఫిర్యాదు చేశారు. శుక్రవారం సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవిశ్వాస తీర్మానానికి డైరెక్టరుల ఎవరూ హాజరు కాకపోవడంతో అవిశ్వాస తీర్మానం వీగిపోయినట్లు డీసీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఇందిర, పద్మజ పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శన

నడిగూడెం, మార్చి 10 (ప్రభాతవార్త

స్థానిక శ్రీ సాయి పబ్లిక్ స్కూల్‌లో శుక్రవారం నిర్వహించిన రెడ్ కలర్ డే ప్రదర్శన ఆకట్టుకుంది. విద్యార్థులు, ఉపాధ్యాయులు రెడ్ కలర్ దుస్తులు ధరించి పాఠశాలకు హాజరయ్యారు. ప్రిన్సిపాల్ బుస్సా సులోచన మాట్లాడుతూ విద్యార్థులకు రంగులపై అవగాహన కల్పించేందుకు రెడ్ కలర్ డే కార్యక్రమాన్ని నిర్వహించి ప్రాముఖ్యతను వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమ్య, మల్లిక, అనీఫా, రజియా తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలి

కోదాడ రూరల్, మార్చి 10 (ప్రభాతవార్త

పట్టణంలో అత్యంత వైభవంగా ప్రతిష్టించినటువంటి నాభిశిల శీతల మాత అమ్మవారు(బొడ్రాయి) ఐదవ వార్షికోత్సవం తిథి ప్రకారం ఈ నెల 14న జరపనున్నట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ముత్యాలమ్మ ఆలయ ప్రాంగణంలో జరిగిన సమావేశంలో వార్షికోత్సవం కన్నులపండుగగా నిర్వహించేందుకు తగు ఏర్పాట్ల గురించి సభ్యులందరూ ఏకాభిప్రాయంతో చర్చించారు. 14వ తారీఖు వేకువజామున ఉదయం 5 గంటల నుండి అత్యంత వైభవంగా జరిగే 5వ వార్షికోత్సవంలో పట్టణ ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి బోనాలను అమ్మవారికి సమర్పించి తదనంతరం జరిగే జలాభిషేకాల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపి తీర్థప్రసాదాలు స్వీకరించి వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని పట్టణ ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఆవుల రామారావు, పందిరి సత్యనారాయణ, వేముల రాముడు, వేముల పుల్లయ్య, సన్నీరు వెంకయ్య, ఆలేటి సత్యనారాయణ, సట్టు నాగేశ్వరరావు, జానకిరామయ్య, భీమయ్య, ఓం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని కార్మికుడు ఆత్మహత్య

పాలకవీడు, మార్చి 10 (ప్రభాతవార్త

మండల పరిధిలోని భవానిపురంలో గల డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ ఫ్యాక్టరీలో పనిచేయుటకు జెడిసిఎల్ కంపెనీ నుండి వచ్చిన పశ్చిమ బెంగాల్‌కు చెందిన అశోక్ బిశ్వాస్ శుక్రవారం చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్ఐ సైదులు తెలిపిన వివరాల ప్రకారం అశోక్ బిశ్వాస్ శుక్రవారం మధ్యాహ్న సమయం నుండి పనికి వెళ్లకుండా తాను నివాసం ఉంటున్న కాలనీకి దూరంలో అటవీ ప్రాంతానికి సమీపంలో గల వేప చెట్టుకు తాడుతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదని తెలిపారు. జెడిసిఎల్ కంపెనీ హెచ్ఆర్ మేనేజర్ భాస్కర్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు.

## వినియోగదారుల సేవా కేంద్రం ప్రారంభం

నడిగూడెం, మార్చి 10 (ప్రభాతవార్త

మండలంలోని చెన్నకేశవాపురం గ్రామంలో శుక్రవారం వినియోగదారుల సేవా కేంద్రాన్ని సూర్యాపేట స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ కృష్ణమోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వినియోగదారుల సేవా కేంద్రం ద్వారా రూ. 20 వేల వరకు నగదు డిపాజిట్ చేయడంతో పాటు విత్‌డ్రా చేసుకోవచ్చన్నారు. కొత్తగా ఖాతాలను తెరచుకోవచ్చన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సోషల్ సెక్యూరిటీ స్కీమ్‌లను ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఐసి మేనేజర్ విజయభాస్కర్, బ్యాంకు మేనేజర్ రవీంద్రనాథ్, ఎన్ఐసిటి జిల్లా మేనేజర్ గంగరాజు, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## కరాటే కాంపిటేషన్ వెల్మజాల విజేతలకు సన్మానం

గుండాల (ప్రభాతవార్త:



ఈనెల 5వ తారీఖున ఆత్మకూరులో సౌత్ ఇండియా లెవెల్‌లో రమేష్ మాస్టర్ ఆధ్వర్యంలో జరిగిన కరాటే కాంపిటేషన్‌లో వెల్మజాల ప్రైమరీ స్కూల్, హైస్కూల్‌ల నుండి విద్యార్థినులు పాల్గొన్నారు. గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించి, సర్టిఫికెట్లు పొందారు. శుక్రవారం వెల్మజాల గ్రామ పంచాయతీ నందు సన్మానసభ ఏర్పాటు చేసి సర్పంచ్ సంగిబాలకృష్ణ, ఎంపీటీసీ సంగిఅలివేటు, వెంకట్రాది, ఉపసర్పంచ్ సింగారం పాండులు సత్కరించారు. రెండు పాఠశాలల చైర్మన్లు, ప్రధానోపాధ్యాయులు పి.యాదగిరి, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తలిదండ్రులు, గ్రామస్తులు విద్యార్థులను అభినందించారు.

## రజక వృత్తిదారులకు రూ. 5 లక్షలు రుణాలు అందజేయాలి

చిట్యాల, మార్చి 10 ప్రభాతవార్త



రజక వృత్తిదారులకు రూ. 5 లక్షల రుణాలు అందజేయాలని రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైల్ల అశయ్య డిమాండ్ చేశారు. ఈ నెల 15న నల్లగొండలో జరుగు రజక వృత్తిదారుల జిల్లా సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా సదస్సుకు సంబంధించిన కరపత్రాన్ని పట్టణంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో ఆవిష్కరించారు. వృత్తిగతంగా ప్రతి వృత్తిదారునికి అధునాతన వాషింగ్ మెషీన్ అందజేయాలని, కులవృత్తిలో ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. 50 స వత్సరాలు నిండిన వృత్తిదారులకు వృద్దాప్య ఫించను ఏర్పాటు చేయాలని, రజకులపై జరుగుతున్న సామాజిక, కులవివక్షత నుండి కాపాడడానికి ప్రత్యేక రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐతరాజు నరసింహ, అక్కెనపల్లి నాగయ్య, అర్జున్, నలపరాజు శేఖర్, నరసింహ, అనిత, శ్రీదేవి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుడికి తాడి కార్పోరేషన్ ఆర్థిక సాయం

చిట్యాల రూరల్, మార్చి 10 ప్రభాతవార్త



చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు అంతటి శివలింగంగౌడ్ ఇటీవల తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారిపడడంతో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొంది ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఈ విషయాన్ని అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కూరెళ్ల వేములయ్యగౌడ్ తాడి కార్పోరేషన్ చైర్మన్ బుర్ర వెంకటేశం గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వ సాయం కింద కార్పోరేషన్ నుండి రూ. 15 వేలు చెక్కును వేములయ్యగౌడ్‌కు శుక్రవారం గ్రామంలోని శివలింగం గృహానికి వెళ్లి అందజేశారు. ప్రమాదం జరిగిన తీరును, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం చేయించుకుని త్వరగా కోలుకోవాలన్నారు. ప్రభుత్వ ం తరపున ఇంకా రావాల్సిన సాయం త్వరగా వచ్చేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు కొండ గిరిగౌడ్, యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ వీరమళ్ల కార్తీక్‌గౌడ్, గ్రేటర్ హైద్రాబాద్ ప్రధాన కార్యదర్శి బంధారం అనిల్‌గౌడ్, ఉపాధ్యక్షులు నందగిరి ఆంజనేయులుగౌడ్, కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం గ్రామ అధ్యక్షులు బొడిగె బక్కశెట్టిగౌడ్, మారగోని అంజయ్య, ఏలూరు లింగస్వామి, పల్చం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మొల్లమాంబ జయంతి

చిట్యాల, మార్చి 10 ప్రభాతవార్త



మొల్లమాంబ జయంతిని స్థానిక కనకదుర్గ దేవాలయంలో నిర్వహిస్తున్నట్లు కుమ్మర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తాడూరు చంద్రం తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరు కావాలని మున్సిపల్ చైర్మన్ కోమటి రెడ్డి చిన్న వెంకటరెడ్డిని ఆహ్వానించారు. ఈ మేరకు మున్సిపల్ చైర్మన్‌ను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో భవాని కుమ్మర సంఘం అధ్యక్షుడు కంభంపాటి నరసింహం, సంఘం నాయకులు ఆరూరి సత్తయ్య, జంగయ్య, రాధారపు వెంకన్న, కంభంపాటి నర్సింహ, ఏరుకొండ భిక్షం, బొడ్డుపల్లి లింగయ్య, బాలకృష్ణ, వెంకన్న, మల్లేష్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

చిట్యాల రూరల్, మార్చి 10 ప్రభాతవార్త



చిట్యాల మండలంలోని ఏపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలనా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజా ప్రతినిధులు, అనధికారులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. ఒక్కరోజు హెచ్ ఎంగా బండ వినుత్న, జిల్లా కలెక్టర్‌గా తత్ర హన్సిన్య, డీఈవోగా సూర్య మణి దీప్, ఎంఈవోగా సాయికుమార్, ఎంపీడీవోగా సూర్య సింధులతో పాటు ఉపాధ్యాయులుగా పలువురు విద్యార్థులు పాఠాలు భోదించి తమ పాత్రలను చక్కగా పోషించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి గ్రామానికి చెందిన గుమ్మి సులోచన రాంరెడ్డి రూ. 2 వేల బహుమతులను ప్రధానోపాధ్యాయులు సోమగాని సైదులుతో కలిసి అందజేశారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు చేపూరి దయాకర్, అనసూయ, సరిత, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయంపాలన దినోత్సవం

చిట్యాల రూరల్, మార్చి 10 ప్రభాతవార్త



మండలంలోని నేరడ గ్రామంలోని ఎస్సీ కాలనీలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఘనంగా స్వయంపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేయగా పలువురు విద్యార్థులు అధికారులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. ప్రధానోపాధ్యాయుడిగా వడ్డేపల్లి వైష్ణవి, విద్యాకమిటీ చైర్మన్‌గా భూక్యా అనిల్‌తో పాటు పలువురు విద్యార్థులు పాత్రలు పోషించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు శరత్, సత్తయ్య, విద్యాకమిటీ వైస్ చైర్మన్ వడ్డేపల్లి రమేష్‌లు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బండ విజయ్‌కుమార్, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జేబీఎస్‌లో ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం

నల్లగొండ టౌన్, మార్చి 10 ప్రభాతవార్త



పట్టణంలోని మాధవనగర్‌లో జేబీఎస్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా వివిధ పాత్రలు పోషించారు. ప్రధానోపాధ్యాయులుగా నిహారిక, కలెక్టర్‌గా సిరి, ఎంపీగా ఇమామ్ ఆలీ, ఎమ్మెల్యేగా పి. నందిని, విద్యాశాఖ మంత్రిగా ప్రసన్న, డీఈవో జి. నందిని వ్యవహరించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ మంత్రి హోదాలో ప్రసన్న మధ్యాహ్న భోజన తీరుపై వంటలను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని కోరారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మానాయక్, ఉపాధ్యాయులు ప్రకాష్, నాగిరెడ్డి, నర్సిరెడ్డి, వెంకట్‌రెడ్డి, గిరిబాబు, సంపత్‌కుమార్, ప్రతిమ, రూప, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## షాదీఖానాకు రూ. 10 లక్షల నిధులు మంజూరు

చిట్యాల, మార్చి 10 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్‌లో గల షాదీఖానాలో ఉన్నటువంటి పెండింగ్ పనుల కొరకు రూ. 10 లక్షల నిధులను ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మంజూరు చేశారు. ఈ మేరకు మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకటరెడ్డికి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ మెన్నే సైదులు, బిఆర్ఎస్ నాయకులు వనమా వెంకటేశ్వర్లు, కోనేటి కృష్ణ, పార్టీ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్యగౌడ్, కార్యదర్శి జిట్ట చంద్రకాంత్, ఎండి శుకూర్, పందిరి రమేష్, జిట్ట బొందయ్య, వరకాంతం నరేందర్‌రెడ్డి, దాసరి నరసింహ, కోనేటి ఎల్లయ్య, చిత్రగంటి ప్రవీణ్, పోలేపల్లి సత్యనారాయణ, మైనార్టీ నాయకులు ఉన్నారు.

## మొక్కలను సంరక్షించుకోవాలి

నల్లగొండ టౌన్, మార్చి 10 ప్రభాతవార్త



ఇంటి పరిసరాల్లోని మొక్కలకు పాదులు తీసి, నీటిని పోసి సంరక్షించుకోవాలని మున్సిపల్ కమీషనర్ కె.వి రమణాచారి అన్నారు. హరిత శుక్రవార ం కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ సిబ్బందితో కలిసి పట్టణంలోని మహిళా ప్రాంగణంలోని రోడ్డులోని మున్సిపల్ నర్సరీలో మొక్కలను నాటి మొక్కలకు నీటిని పట్టారు. ప్రజలు ప్రతి శుక్రవారం తమ ఇంటి పరిసరాల్లోని మొక్కలకు పాదులు తీసి, నీటిని పోసి సంరక్షించుకోవాలన్నారు. కుండీలు, కూలర్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకుని ఫ్రైడే డ్రైడేగా పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. అశోక్‌కుమార్, బి. వెంకన్న, ఎసిపి నాగిరెడ్డి, హరితహారం సిబ్బంది పాల్గొన్నారు.

## కవితపై మోదీ కక్ష సాధింపు చర్యలు

నల్లగొండ టౌన్, మార్చి 10 ప్రభాతవార్త



ఎమ్మెల్సీ కవితపై కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని బిఆర్ఎస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు మాలె శరణ్యారెడ్డి ప్రధాని మోదీ తీరుపై మండిపడ్డారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. లిక్కర్ స్కామ్ విషయంలో ఎమ్మెల్సీ కవితకు ఎలాంటి సంబంధం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై కేంద్రం వివక్ష చూపుతూ ఇబ్బందులకు గురి చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపికి ఇప్పటికైనా చిత్తశుద్ధి ఉంటే మహిళా బిల్లును పార్లమెంట్‌లో పెట్టాలని డిమాండ్ చేశారు. డీకే అరుణ, బండి సంజయ్, అరవింద్ ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని సవాల్ విసిరారు. తెలంగాణ కోసం పోరాడిన వారిపైన బురద జల్లాలని చూస్తే సహించేది లేదని ఆమె హెచ్చరించారు. రానున్న ఎన్నికల్లో కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం నిత్యావసర సరుకులను, గ్యాస్ ధరలను పెంచి పేద ప్రజల నడ్డి విరిచిందని దుయ్యబట్టారు. ఈ సమావేశంలో నాయకురాళ్లు సంకు ధనలక్ష్మి, లక్ష్మి, దుబ్బ రూప, సరోజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

తుంగతుర్తి, మార్చి 10, (ప్రభాతవార్త):

విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఉమ్మడి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు మండల విద్యాశాఖ అధికారి బోయిన లింగయ్యలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ విద్యా భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నిర్వహించిన సుపరిపాలన దినోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ విద్యార్థులే ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు చక్కగా విద్యాబోధన చేపట్టడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చక్కటి పాత్రలు పోషించారు. రాష్ట్రపతిగా ఎల్ వరుణ్, ఉపరాష్ట్రపతిగా సనా ఆలం, ప్రధానమంత్రిగా ఐశ్వర్య, కేంద్ర హోం శాఖ మంత్రిగా స్ఫూర్తి, గవర్నర్‌గా హారిక, ముఖ్యమంత్రిగా శ్రీకాంత్, హోం మినిస్టర్‌గా శ్రీవిద్య, ఐటీ మినిస్టర్‌గా సునీత, ఆర్థిక శాఖ మంత్రిగా ఆయేషా, విద్యాశాఖ మంత్రిగా శ్రీ నిషిత, జిల్లా పరిషత్ చైర్పర్సన్‌గా నిహారిక, చైల్డ్ వెల్ఫేర్ మినిస్టర్‌గా వైష్ణవి, ఎమ్మెల్యేగా శివ, కలెక్టర్‌గా హర్షిత, మండల విద్యాశాఖ అధికారిగా పద్మజ, జిల్లా ఎస్పీగా ప్రవీణ్, డీఎస్పీగా ప్రవీణ్, పాఠశాల ప్రిన్సిపల్‌గా మహేష్, కరస్పాండెంట్‌గా యాకు పాత్రలు పోషించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. మల్లయ్య, డైరెక్టర్లు ఎండీ.నజీర్, శ్రీ వెంకటగోపాల్‌తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## పాటుకాటుతో రైతు మృతి

అర్వపల్లి, మార్చి 10, (ప్రభాతవార్త):



పాము కాటుతో రైతు మృతి చెందిన సంఘటన జాజిరెడ్డిగూడెం గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. బంధువులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన గీస వీరయ్య ముదిరాజ్(52) మత్స్య కార్మికుడు తన వ్యవసాయ భూమిలో వరిసాగు చేస్తున్నాడు. గురువారం రాత్రి పనులు ముగించుకుని ఇంటికి బయలుదేరుతుండగా పాము కాటు గురై మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి

అర్వపల్లి, మార్చి 10, (ప్రభాతవార్త):



అణగారిన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త సావిత్రి బాయి పూలే అని ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీ నర్సయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెంట్ నరసింహారాజు, ఏఈఓ మహేష్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మన్నె లక్ష్మీ నర్సయ్యయాదవ్, నాయకులు ఎల్లంరాజు, మండల ప్రజాపరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల టాక్సీలు సకాలంలో కట్టాలి: ఆర్‌టీఓ

ఆలేరు, మార్చి 10, (ప్రభాతవార్త):



వాహనాల టాక్సీలు సకాలంలో అని మోటార్ వైకిల్ ఇన్స్పెక్టర్ హింమ్మాన్ హైమద్ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో స్పెషల్ డ్రైవ్ చేసి 4 వాహనాలకు త్రైమాసిక పన్ను కట్టనందుకు వాటిపై చట్టపరమైన కేసులు నమోదు చేసి సీజ్ చేశామని చెప్పారు. లారీ ఓనర్ ట్రాక్టర్ లైట్ మోటర్ అసోసియేషన్ ఓనర్ అసోసియేషన్ డ్రైవర్లకు పలు సూచనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లారీ ఓనర్ అసోసియేషన్ అధ్యక్షులు పత్తి వెంకటేష్, మాజీ అధ్యక్షులు మొరిగాడి మల్లేశం, బోడపట్ల రాజు, సుంకరి రఘు, లైట్ మోటర్ అసోసియేషన్ అధ్యక్షులు మండల రామ్మూర్తి, ట్రాక్టర్ యూనియన్ సభ్యులు దయ్యాల సంపత్, ఎండీ మహమూద్ ఎర్రం నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డీపీఓ యాదయ్య ఆకస్మిక తనిఖీ


పెన్‌పహాడ్, మార్చి 10, (ప్రభాతవార్త):



మండల పరిధిలోని చిన్నగారే కుంట తండా గ్రామంలో అభివృద్ధి కార్య క్రమాలను జిల్లా పంచాయితీ అధికారి యాదయ్య శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని నర్సరీని, వైకుంఠా దామాన్ని సందర్శించారు. అనంతరం గ్రామ పంచాయితీ రికార్డులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ శానిటేషన్ పనులను సక్రమంగా నిర్వహించాలని చెత్త సేకరణ చేయ్యాలని ప్రతి శుక్రవారం మొక్కలను నీటిని అందించి వాటిని కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దరావత్ శాలిబాయ్, ఇంచార్జి ఎంపీఓ చెరుకుపల్లి జానయ్య, పంచాయితీ కార్యదర్శి సతీష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన డీసీసీబీ చైర్మన్

ఆలేరు, మార్చి 10, (ప్రభాతవార్త):



ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, అడ్వకేట్ జుకంటి రవీందర్, కుమారిని హైదరాబాద్ కేటీఆర్ కన్వెన్షన్ నాగోల్ జరిగిన వివాహంకు ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ అధ్యక్షులు టేస్కాబ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గొంగిడి మహేందర్‌రెడ్డి శుక్రవారం రోజున హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ వైస్ చైర్మన్ గ్యాదపాక నాగరాజు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, కౌన్సిలర్ బేతి రాములు, పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేష్, పాసికంటి శ్రీనివాస్, రమేష్, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణమహోత్సవానికి హాజరైన జడ్పిటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్

అర్వపల్లి, మార్చి 10, (ప్రభాతవార్త):

మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు గద్ద గూటి భార్గవ్ కృపల కళ్యాణ మహోత్సవానికి శుక్రవారం జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కనుకు పద్మశ్రీనివాస్, ఉపసర్పంచ్ పులిచెర్ల ప్రభాకర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు వట్టే వెంకన్న, పులిచెర్ల ప్రభు, డా. కామేశ్వరరావు, పులిచెర్ల ఉమ్మయ్య, అంబటి అనిల్, చంద్రశేఖర్, పండుగ లింగస్వామి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కఠోరం శ్రమిస్తే లక్ష్యాలు సాధించవచ్చు: చీర్ల ఉపేందర్‌రెడ్డి

ఆలేరు, మార్చి 10, (ప్రభాతవార్త):



విద్యార్థులు కఠోరంగా శ్రమిస్తే లక్ష్యాలు సాధించవచ్చు అని ఏకశిల హై స్కూల్ ఆలేరు కరస్పాండెంట్ చీర్ల ఉపేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక పట్టణ కేంద్రంలో పద్మావతి కార్డెన్‌లో జరిగిన వెంకటరమణ జూనియర్ కళాశాల ఫేర్‌వెల్ పార్టీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరై మాట్లాడారు. అనంతరం విలేకర్ల సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ నాలం అయ్యప్ప మాట్లాడుతూ ఇప్పటివరకు సాధించిన విజయాలతో పాటు మున్ముందు కూడా రాష్ట్ర స్థాయి ప్రతిభ కనబరిచి ఆలేరు పేరును రాష్ట్రంలో అగ్రగామిగా నిలుపుతామని, ఇందుకోసం తల్లిదండ్రులు విద్యార్థులు విద్యావేత్తలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కటుకం వెంకట రామయ్య, వైస్ ప్రిన్సిపల్ ఉప్పలి రాజు, ఎరుకల పరుశరాములు, మానస బాస్కర్, మధుసుదన్, వీరాచారి, కమలాకర్, సునద, ఉప్పాచారి, కృష్ణ, నాగేశ్వర్, స్వాతి, స్రవంతి, సింధు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి పుస్తకాలు అందజేయడం అభినందనీయం

తుంగతుర్తి, మార్చి 10, (ప్రభాతవార్త):



శారదా నిధి ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రంథాలయానికి పుస్తకాలు అందజేయడం అభినందనీయం అని గ్రంథాలయ చైర్మన్ గోపగాని రమేష్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గ్రంథాలయానికి శారదా నిధి ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.5 వేలు విలువ చేసే పుస్తకాలను ట్రస్ట్ సభ్యులు గ్రంథాలయానికి అందజేశారు. గ్రంథాలయానికి పుస్తకాలు అందించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో శారదా నిధి ట్రస్ట్ అధ్యక్షులు అక్కెనపల్లి శ్రీనివాస్ సభ్యులు, రెడ్డబోయిన నాగరాజు, గాజుల నాగరాజు, బాలె కమలాకర్, గ్రంథాలయ డైరెక్టర్లు షేక్ వహీద్, ఉప్పుల నాగమల్లు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## అంధత్వం నిర్మూలనయే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

### ఎంపీపీ నెమ్మాది బిక్షం

పెన్‌పహాడ్, మార్చి 10, (ప్రభాతవార్త):



అంధత్వ నిర్మూలనయే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ నెమ్మాది బిక్షం అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి చూపుతో బాధపడుతున్న వారి కళ్లలో వెలుగు నింపడానికి కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. కంటి వెలుగును గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దనియాకుల కోటమ్మ సత్యనారాయణ, చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ స్రవంతి, స్వామి, బిందు, శ్రీలేఖ, నాయకులు మండాది పిచ్చయ్య, మామిడి శోబన్‌బాబు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ వీరబోయిన రవి, నకిరేకంటి బుజ్జయ్య, అధికారులు ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి టిఎంఎస్ఆర్‌యు కౌన్సిల్ సమావేశాలు

నల్లగొండ టౌన్, మార్చి 10 ప్రభాతవార్త



తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రసెంటివ్ యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు ఈ నెల 11, 12 తేదీలలో పట్టణంలోని మనోరమ హోటల్(మల్లు స్వరాజ్యం నగర్)లో నిర్వహిస్తున్నట్లు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజుభట్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని యుటిఎఫ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులత సమావేశంలో వివరాలు వెల్లడించారు. శనివారం మొదటి రోజు జెండా ఆవిష్కరణ, అమరవీరులకు నివాళులతో కౌన్సిల్ సమావేశాలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి హాజరవుతున న్నట్లు తెలిపారు. సాయంత్రం ఐదు గంటలకు సిఐటియు కార్యాలయం నుండి గడియారం సెంటర్ వరకు భారీ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలకు 15 జిల్లాల నుండి ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు జి. విద్యాసాగర్, నాగేశ్వరరావు, దుర్గాప్రసాద్, జిల్లా అధ్యక్షులు నిరంజన్, కార్యదర్శి రవికుమార్, సుధాకర్, రాజు, శ్రీధర్, సదానందచారి, రమేష్ పాల్గొన్నారు.

## మహిళలు ప్రత్యేక కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి

నల్లగొండ టౌన్, మార్చి 10 ప్రభాతవార్త



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం నల్లగొ ండ మున్సిపాలిటీ పరిధిలో వారం రోజుల పాటు నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలలో మహిళలు పాల్గొని సది ్వనియోగం చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ డాక్టర్ కెవి రమణాచారి తెలిపారు. మూడవ రోజు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 42వ వార్డు ఆర్టీసి కాలనీలో గల ఐఎంఎ భవన్‌లో శుక్రవారం మున్సిపల్ సిబ్బంది, మెప్మా ఆర్‌పిలు, మహిళా సంఘాల సభ్యులకు కంటి వెలుగు కార్యక్రమంతో పాటు ప్రత్యేక హెల్త్ కా ్యంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల కోసం వారంఒ రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చివరి రోజున 14న మహిళల సమస్యలపై పోలీస్, న్యాయవాదులు, వైద్యులతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, కార్యక్రమంలో మహిళలు పాల్గొని సమస్యలు ఏవైనా ఉ ంటే పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎసీపీ నాగిరెడ్డి, ప్రసాద్, జెపీవో ఖాదర్, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, మెప్మా టిఎంసి శ్రీనివాస్, సీవోలు, ఆర్‌పిలు, మహిళా శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెండు ఇసుక ట్రాక్టర్లు సీజ్

కనగల్, మార్చి 10 ప్రభాతవార్త



మండల పరిధిలోని ఎస్. లింగోటం గ్రామంలోని వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు ఎస్ఐ నగేష్ తెలిపారు. మండలంలోని బొమ్మపల్లి గ్రామానికి చెందిన తాటికొండ నాగరాజు, దుబ్బ వెంకటేశ్వర్లు లింగోటం వాగు నుండి నల్లగొండ పట్టణానికి ఇసుకను తరలిస్తుండగా శేరిలింగోటం వద్ద పట్టుబడి చేసినట్లు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు.

# విజయ వైద్యశాలలో అరుదైన చికిత్స

### మహిళ గర్భం నుండి ఐదున్నర కెజిల గడ్డలు తీసి ప్రాణాలు కాపాడిన వైద్యులు

కోదాడ టౌన్, మార్చి 10 ప్రభాతవార్త

పట్టణంలోని విజయ వైద్యశాల డాక్టర్ కంభంపాటి వంశీకృష్ణ గర్భసంచిలో ఏర్పడిన సమస్యతో భాదపడుతున్న మహిళకు అరుదైన శస్త్రచికిత్స చేసి మహిళ ప్రాణాలు కాపాడారు. వివరాలు పరిశీలిస్తే ఖమ్మం పట్టణానికి చెందిన అరుంధతి అనే వివాహిత గత కొన్ని నెలలుగా గర్భసంచిలో గడ్డలు(ఫైబ్రాయిడ్స్) ఏర్పడ్డాయి. సమస్యతో మహిళ భాదపడుతూ అనేక ఆసుపత్రుల చుట్టూ తిరిగింది. అయినప్పటికీ ఆరోగ్యం కుదుటపడలేదు. దీంతో స్థానిక విజయ వైద్యశాలకు చికిత్స నిమిత్తం వచ్చింది. ఆమె అనారోగ్య సమస్యను క్షుణ్ణంగా పరిశీలించిన డాక్టర్ వంశీకృష్ణ గర్భిసంచికి శస్త్రచికిత్స నిర్వహించారు. గర్భసంచిలో నుండి ఏడు గడ్డలు బయటకు తీశారు. ఐదున్నర కేజిల బరువు గల ఈ గడ్డలు ఉండడం మూలంగానే మహిళకు అనారోగ్య సమస్య ఏర్పడిందని ఆలస్యం చేస్తే ప్రాణాపాయ స్థితికి వచ్చేదని వైద్యులు తెలిపారు. ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేసి మహిళ ప్రాణాలు కాపాడిన డాక్టర్ వంశీకృష్ణకు పేషెంట్ బంధువులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆయుష్మాన్ భారత్ కార్డు కొరకు నమోదు చేసుకోవాలి

చిట్యాల, మార్చి 10 ప్రభాతవార్త



తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఆయుష్మాన్ కార్డు నమోదు చేసుకోవాలని బిజెపి రాష్ట్ర నాయకుడు చేపూరి రవీందర్ అన్నారు. గురువారం మున్సిపాలిటీలోని వెంకటేశ్వర కాలనీ, సంజీవయ్యనగర్ కాలనీలలో కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకం ఉచితంగా నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. తెల్లరేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒ క్కరు ఆయుష్మాన్ భారత్ కార్డు కోసం నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు మాస శ్రీనివాస్, బిజెపి నాయకులు నడికుడి నవీన్, రావుల సతీష్, పుష్ప, నరసింహ చారి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

పెన్‌పహాడ్, మార్చి 10, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కీత వీరేందర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారన్నారు. కాగ జిల్లా కలెక్టర్ గా నాగవీర, డీఈఓగా వరుణ్‌కమల్, విద్యాశాఖ మంత్రిగా విష్ణువర్ధన్, ప్రధానోపాధ్యాయులుగా భువనేశ్వర్ బాధ్యతలు వహించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ నాగయ్య ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఇట్టి కార్యక్రమంలో ఎంపీటీసీ ఉరుగొండ జానకమ రాదాకృష్ణ, మండల విద్యాదికారి రవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించాలి

తుంగతుర్తి, మార్చి 10, ప్రభాతవార్త:

విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ నాయకులు అన్నపర్తి జ్ఞాన సుందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను పంపిణీ చేసి మాట్లాడారు. విద్యార్థులు త్వరలో జరగనున్న పదవ తరగతి వార్షిక పరీక్షలకు సంసిద్ధులు కావాలని అన్నారు. విద్యార్థులు కష్టపడి ఉన్నత శిఖరాలను అదిరోహించాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల గ్రంథాలయానికి బారత రాజ్యాంగం, రైతుభూమి హక్కులు చట్టం పుస్తకాలు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నాగలక్ష్మి, ఉపాధ్యాయులు సరిత, శారద, శ్రీ లక్ష్మితో పాటు ఉపాధ్యాయులు విద్యార్థీనీలు పాల్గొన్నారు.

## పార్టీ కోసం బడుగు బలహీన వర్గాలు ఏకం కావాలి

మోతె, మార్చి 10, ప్రభాతవార్త:




మండల కేంద్రంలో శుక్రవారం కోదాడ నియోజకవర్గంలో బడుగు బలహీన వర్గాలు ఏకం కావాలని తెలంగాణ తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి బయ్య నారాయణ, కోదాడ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఒరుగంటి ప్రభాకర్‌లు అన్నారు. గ్రామంలో తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పిలుపుమేరకు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ తెలంగాణ అభివృద్ధిలో కీలక భూమిక పోషించిన ప్రచార కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేసి బొట్టు పెట్టి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేయడంతో పాటు పేదవానికి రాజకీయాలలో అవకాశాలు కల్పించి చట్టసభలకు బడుగు బలహీన వర్గాలను అనేక మందిని పంపించిన చరిత్ర తెలుగుదేశం పార్టీది అన్నారు. గ్రామాలలో తెలుగుదేశం పార్టీకి ఇప్పటికీ చెక్కుచెదరని ఓటు బ్యాంకు ఉన్నదని ప్రతి కార్యకర్త పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోతె మండల కన్వీనర్ గుడిపూడి వెంకటరమణ, చిలుకూరు వైస్ ఎంపీపీ జనపనేని కృష్ణారావు, చిలుకూరు కన్వీనర్ సాతులూరి గురవయ్య, మోతె ఉపసర్పంచ్ దోసపాటి రాములు, సీనియర్ నాయకులు నాగిరెడ్డి వెంకటరెడ్డి, నాయకులు వివేక్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీఓ ఆకస్మిక తనిఖీ

### ఆలస్యంగా విచ్చేసిన ఇంచార్జి ఎంపీడీఓపై ఆగ్రహం

పెన్‌పహాడ్, మార్చి 10, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయాన్ని ఆర్డీఓ రాజేంద్రకుమార్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. కాగా కార్యాలయానికి ఇంచార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, కొందరు సిబ్బంది సమయానికి కార్యాలయానికి రాకపోవడంతో ఆర్డీఓ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం విచ్చేసిన ఇంచార్జి ఎంపీడీఓను సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ఇకపైన కార్యాలయానికి సమయానికి రావాలని లేదంటే తగు చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం పంచాయితీ రికార్డులను, నర్సరీ, అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల హాజరు పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రాల్లో మెనూ పాటించాలని తెలిపారు. ఆహార పదార్దాలను పరిశీలించారు. అనంతరం తహాశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ శేషగిరిరావు, ఇంచార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, ఇంచార్జి ఎంపీఓ జానయ్య, ఏపీఓ రవి, ఆర్ఐ సుందరి మట్టయ్య, కార్యదర్శి చంద్రశేఖర్, అంగన్వాడీలు ఊర్మిళ, విజయ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ అంధత్వ నిర్మూలన ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్, మార్చి10, ప్రభాతవార్త:

సంపూర్ణ అంధత్వ నిర్మూలన ప్రభుత్వ లక్ష్యం అని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శుక్రవారం నకిరేకల్ మండలం కడపర్తి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భౌతికంగా చూపు కోల్పోయిన వారికి తిరిగి చూపు ప్రసాదించడానికి చేపట్టిన కార్యక్రమమే కంటివెలుగు అన్నారు. మానవ శరీరంలో అన్నిటికంటే ప్రధానమని తెలిసి కూడా కంటి చూపు పట్ల నిర్లక్ష్యం వహిస్తూ శాశ్వతంగా చూపు కోల్పోతున్న లక్షలాది మందిని చైతన్య పరిచి ఆదుకోవాలనే ముఖ్యమంత్రి కేసిఆర్ ఆలోచనల నుండి పుట్టినదే కంటి వెలుగు కార్యక్రమం అని ఆయన అన్నారు. తెలంగాణలో కేసిఆర్ ప్రారంభించిన కంటివెలుగు కార్యక్రమం దేశం మొత్తానికి వెలుగునిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్, వైస్ ఎంపిపి గొర్ల సరిత వీరయ్య, నకిరేకల్ పట్టణ అధ్యక్షులు సైదిరెడ్డి , గ్రామశాఖ అధ్యక్షులు కొప్పు సోమయ్యగౌడ్, పందిరి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.



## 15 నుండి ఒంటి పూట బడులు

శాలిగౌరారం, మార్చి 10 ప్రభాతవార్త

ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లలో ఈ నెల 15 నుండి ఒ ంటి పూట బడులు ప్రారంభం కానున్నాయని మండల విద్యాశాఖ అధికారి నాగయ్య శుక్రవారం తెలిపారు. ఉదయ ం 7:45 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు తరగతులు కొనసాగనున్నాయన్నారు. ఏప్రిల్ 3వ తేదీ నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాలతో ప్రత్యేక తరగతులు నిర్వహించేందుకు సడలింపు ఇచ్చారన్నారు. ఏప్రిల్ 10 నుండి 17 వరకు 1వ తరగతి నుండి 9వ తరగతి వరకు సమే ్మటివ్ అసెస ్మంట్ - 2 పరీక్షలు జరగనున్నట్లు తెలిపారు. ఈ నెల 14వ తేదీ నుండి 10వ తరగతి విద్యార్థులకు ప్రీఫైనల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 25 నుండి జూన్ 11 వరకు వేసవి సెలవులు ఉంటాయన్నారు.

## సావిత్రిభాయి పూలేకు ఘన నివాళులు

చిట్యాల, మార్చి 10 ప్రభాతవార్త

భారతదేశ మొదటి మహిళా విద్యావేత్త సావిత్రిభాయి పూలేకు సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్త్రీలకు విద్య కోసం, సతీసహగమన చర్యలకు వ్యతిరేకంగా ఉద్యమించిన ఉద్యమ నాయకురాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎండి అక్బర్, పట్టణ కార్యదర్శి ఎస్కె షరీఫ్, నాయకులు బొల్గూరి లింగయ్య, మేకల భిక్షం, దేశగాని బాలరాజు, గుండాల సత్తయ్య, బాల్‌రెడ్డి, దండిగ నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## రజకులకి ఉచిత కరెంటు ఇస్త్రీ పెట్టెల పంపిణీ చేసిన పిల్లి రామరాజు యాదవ్

నల్లగొండ అర్బన్, మార్చి10, ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వ ముఖ్యమంత్రి కేసిఆర్ రజకుల కోసం 250 యూనిట్ల ఉచిత కరెంటు ఇస్తున్న క్రమంలో రజకుల యొక్క బొగ్గు ఇస్త్రీ పెట్టెల ఇబ్బంది తెలుసుకొని నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న రజక సోదరులకు కేసిఆర్ పుట్టిన రోజు సందర్భంగా కరెంటు ఇస్త్రీ పెట్టెల పంపిణీ చేసి ఈ రోజు మిగితా వారికి స్వయంగా వారి షాప్‌కి వెళ్లి పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దామనూరి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు జంజిరాల శేఖర్, గౌరవ అధ్యక్షులు నాగిల్లా యాదయ్య, ఉపాధ్యక్షులు ఎల్లుట్ల రవి, కార్యదర్శి జిల్లాపెల్లి లింగస్వామి మరియు వట్టికోటి శంకరయ్య, మారేపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## గోడ కూలి ఒకరు మృతి

నడిగూడెం, మార్చి 10 ప్రభాతవార్త

మండలంలోని శ్రీరంగాపురం గ్రామంలో గోడ కూలగొడుతుండగా ప్రమాదవశాత్తు మీద పడి ఒకరు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. ఎస్ఐ ఎం. ఏడుకొండలు కథనం ప్రకారం సంఘటనా పూర్వాపరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన రెడ్డిమళ్ల రమేష్(39) ఈ నెల 9న అదే గ్రామానికి చెందిన కొల్లు శ్రీనివాసరావుకు చెందిన ప్రహరీ గోడను కూలగొడుతుండగా ప్రమాదవశాత్తు మీద పడడంతో రమేష్ మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడి భార్య శైలజ శుక్రవారం ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## రైస్ మిల్లర్ల జిల్లా అధ్యక్షునికి సన్మానం

తిరుమలగిరి 10 ప్రభాతవార్త

సూర్యాపేట జిల్లా రైస్ మిల్లర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు ఇమ్మడి సోమనర్సయ్యను తిరుమలగిరి మున్సిపాల్టీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తిరుమని యాదగిరి ఘనంగా సన్మానించారు. ఇమ్మడి సోమనర్సయ్య సూర్యాపేట జిల్లా రైస్ మిల్లర్ల అసోషియేషన్ ఎన్నికైన సందర్భంగా శుక్రవారం నాడు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.

## ఘనంగా ప్రెస్క్లబ్ అధ్యక్షుడు సోమన్న పుట్టినరోజు వేడుకలు

పెన్‌పహాడ్, మార్చి 10, ప్రభాతవార్త:



మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వగ్గు సోమన్న బర్త్‌డే వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం సోమన్నకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విలేకర్లు చలి గంటి పుల్లయ్య, చట్టు వెంకటేశ్వర్లు, చెరుకుపల్లి నాగేశ్వరరావు, పాలకూరి రవి, మీసాల నాగయ్య, బొల్లికొండ వీరస్వామి, కొలిపాక వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నీటి వసతి ఉన్న రైతులు ఆయిల్‌పామ్ సాగుచేసుకోవాలి

**ఉద్యాన శాఖ అధికారి స్రవంతి**

అర్వపల్లి, మార్చి 10, ప్రభాతవార్త:




నీటి వసతి ఉన్న రైతులు వరికి ప్రత్యామ్నాయ పంటగా ఆయిల్‌పామ్ పంటలను సాగు చేసి అధిక ఆదాయం పొందాలని తుంగతుర్తి ప్రాంతీయ ఉద్యాన అధికారి వి. స్రవంతి కోరారు. శుక్రవారం మండల పరిధిలోని కొమ్మల గ్రామంలో పతాంజలి ఆయిల్‌పామ్ కంపెనీ ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నీటి వసతి ఉన్న రైతులు ఆయిల్ పంటను సాగు చేసినట్లయితే అధిక ఆదాయం పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఈఎస్ సత్యం, పతంజలి, ఫుడ్స్ లిమిటెడ్ కంపెనీ క్షేత్ర అధికారులు వి. శశికుమార్, రంగు ముత్యం రాజు, ఆర్ వెంకటరెడ్డి, కుంట్ల సోమిరెడ్డి, ధర్మజి, రైతులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరాలు

కనగల్, మార్చి 10 ప్రభాతవార్త

మండలంలోని శబ్బుల్లాపురం, అమ్మన్నగూడెం గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు శిబిరాలు శుక్రవారం కొనసాగాయి. శబ్బుల్లాపురంలో 148 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 23 మందికి కళ్లద్దాలు అందజేయగా ఐదుగురికి కంటి అద్దాలు అందజేసేందుకు ఆర్డర్ పెట్టినట్లు వైద్యులు తెలిపారు. మరో 10 మందికి కంటి ఆపరేషన్లు చేసేందుకు గుర్తించినట్లు తెలిపారు. అదే విధంగా అమ్మన్నగూడెంలో 135 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 12 మందికి కళ్లద్దాలు అందించామని, నలుగురికి కంటి అద్దాలు ఆర్డర్ పెట్టామని, ముగ్గురిని కంటి ఆపరేషన్లకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

తిప్పర్తి, మార్చి10, ప్రభాతవార్త:



జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారం రోజున స్వపరిపాలన దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, ప్రజా ప్రతినిధులుగా, అధికారులుగా వివిధ పాత్రలు పోషించారు. ప్రధానో పాధ్యాయులుగా మెర్సీ, కలెక్టర్‌గా రేఖ, ఎంపిగా యశ్వంత్, ఎమ్మెల్యేగా నవ్య, అర్జెడిగా లహరి, విద్యాశాఖ మంత్రిగా బద్దం వైశాలి, డిఈఓ క్రాంతి వ్యవహరించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వెంకటమ్మ, ఉపాధ్యాయులు చిటుప్రోలు సదానందం, శ్రీనివాసులు, చక్రధర్, దామోదర్‌రెడ్డి, మంజులత, పద్మలత, జ్యోతి, సుభాషిని, నాగమణి, ప్రభావతి, జ్యోతిర్మయి, హేమీమా తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపిపిల జిల్లా అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు

గుర్రంపోడ్, మార్చి10, ప్రభాతవార్త:



గుర్రంపోడ్ మండల పిట్టలగూడెం గ్రామానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమకారులు గుర్రంపోడ్ మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు కీర్తిశేషులు మారెడ్డి రఘుమారెడ్డి తండ్రి మారెడ్డి నర్సింహ్మారెడ్డి గురువారం సాయంత్రం మరణించారు. అట్టి విషయం తెలుసుకొని పిట్టలగూడెం గ్రామంలోని వారి ఇంటి వద్ద మృతదేహానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రామగిరి చంద్రశేఖర్‌రావు, ఉపాధ్యక్షులు వెలుగు రవి, సర్పంచ్ పోలే రామచంద్రం, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు దోటి చంద్రమౌళి, మండల సంయుక్త కార్యదర్శి పోలే చక్రవర్తి, భైరి బలరాం, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షేక్ సయ్యద్, మారపాక చిరంజీవి, పగిళ్ల రమేష్, బొంగరాల దశరథ, పోలే లింగస్వామి, పెరిక గిరి, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

గుర్రంపోడ్, మార్చి10, ప్రభాతవార్త:



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, ప్రజా ప్రతినిధులుగా, అధికారులుగా వివిధ పాత్రలు పోషించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటరామిరెడ్డి, మరియు కె. శ్రీనివాస్, వై రమణ, పి. శ్రీనివాస్, రమేష్, విష్ణుకాంత పాల్గొన్నారు. అదేవిధంగా సిఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేయడం జరిగింది. అదే విధంగా స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొని ఉత్తమ ప్రతిభ ప్రదర్శించిన విజేతలకు వారి ఆధ్వర్యంలో బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఎస్ ఫౌండేషన్ ఫౌండర్ మరియు చైర్మన్ గోలి గిరి ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# రైతు రుణమాఫీ, 24 గంటల కరెంటు కొరకు బిజెపి ధర్నా

తుర్కపల్లి ప్రభాతవార్త:

రైతు రుణమాఫీ, 24 గంటల కరెంటు ప్రభుత్వాం అందించాలని బిజెపి రాష్ట్ర నాయకుడు సూదగాని హరిశంకర్ గౌడ్ అన్నారు. తుర్కపల్లి మండల బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షులు ధ్యానబోయన వెంకటేష్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా హరి శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. ఆలేరు నియోజకవర్గంలోని ఏ గ్రామంలో అయిన రైతులకు 24 గంటల కరెంటు ఇస్తున్నాట్టు చూపెట్టాలని, ఒకవేళ ఇస్తే చర్చకు సిద్ధం అని ఆయన అన్నారు. రైతులకు కరెంటు కోతుల లేకుండా 24 గంటల నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా రైతులకు ఎకాకాలంలో రూ.లక్ష రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని కోరాఉరు. ధరణి పోర్టల్‌లోని సమస్యల్ని వెంటనే పరిష్కారించాలని కోరారు. సన్న, చిన్న కారు రైతులకు ఇన్ పూట్ సబ్సీడీ అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఫసల్ భీమా



పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా తుర్కపల్లి ప్రాంతంలో కాల్వలు పూర్తి చేయకుండా కోండ పోచమ్మ ద్వారా నీరు విడుదల చేయడం ప్రచార అర్భాటాలు తప్ప, రైతులకు ఎలాంటి ఉపయోగం ఉండదు అని ఆయన అన్నారు. గంధమల్ల ప్రాజెక్ట్ ఉన్నట్టాహ? లేన్నట్టుహ? ఉంటే వెంటనే శ్వేత పత్రం విడుదలచేయాలని, ఇప్పటికైన వెంటనే స్పందించి ప్రాజెక్టును సత్వరమే పూర్తి చేస్తే, ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల బిజేపీ అధ్యక్షులు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎంపీటీసీ నాగినేనిపల్లి ఫకీర్ రాజేందర్‌రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బొరెడ్డి పురుషోత్తం రెడ్డి, జిల్లా నాయకులు దానబోయన సత్యానారాయణ, మండల ప్రధాన కార్యదర్శి పెండెం నర్సింహ్మా, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి బొల్లు నర్సింహా యాదవ్, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి ఆకుల భాస్కర్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఎడముల్ల ఆంజనేయులు, నాయకులు కర్రె రాజ్‌కుమార్ గౌడ్, ఎశబోయన నాగరాజు, ఎల్లయ్య, జక్కుల నర్సింహ్ములు, దుబాల శ్రీకాంతరెడ్డి, కుర్ర కనకయ్య, దుబాల నర్సింహ్మారెడ్డి, పరిదే మహేష్, దుబాల లక్ష్మారెడ్డి, దుప్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిభాయిపూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**-బీసీ రిజర్వేషన్ సాధన సమితి వ్యవస్థాపకుడు**

**బుర్ర శ్రీనివాస్‌గౌడ్**

మోత్కూరు, ప్రభాతవార్త :

స్త్రీ సమ సమాజానికి నిరంతరం శ్రమించి దేశానికి తొలి మహిళ ఉపాధ్యాయులుగా పేరుగాంచిన మహిళలకు ఆదర్శవాణి సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం సావిత్రిభాయిపూలే 126వ వర్ధంతి సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో మోత్కూరులో మహాత్మ జ్యోతిరావు పూలే చౌరస్తా వద్ద ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. వెనకబడిన స్త్రీ సమాజాన్ని 18వ శతాబ్దంలోనే గుర్తించి వారు అంటరానితనానికి, వివక్ష గురికాకుండా 1848 సంవత్సరంలో ఓ పాఠశాలను నెలకొల్పి స్త్రీ అభ్యున్నతికి కోసం నిరంతరం కృషి చేసిన గొప్ప వ్యక్తి సావిత్రి భాయి పూలే అని ఆమె సేవలను



కొనియాడారు. స్త్రీ సమాజానకి చైతన్యం తీసుకువచ్చిన సావిత్రిభాయిపూలే జయంతి, వర్ధంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు నిమ్మల శ్రీనివాస్ యాదవ్, బత్తిని ప్రభాకర్, ఎడ్ల శ్రీను, కూరపాటి రాములు, గొలుసుల దుర్గయ్య, బత్తిని రామకృష్ణ, దొంతోజు సోమలింగం, సతీష్, నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:



కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ భూక్య సుశీల రవీందర్‌నాయక్ అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండలం చిన్న లక్ష్మాపూర్ గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కంటి సమస్యలు ఉన్న ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని కంటి అద్దాలు, మందులు ఉచితంగా అందజేస్తారని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ కోమటిరెడ్డి సంతోష భాస్కర్‌రెడ్డి, పిహెచ్‌సి డాక్టర్ సుధీర్‌రెడ్డి, అంగన్వాడీ ఈచర్, ఆశా వర్కర్లు, పిహెచ్‌సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గుండాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

గుండాల ప్రభాతవార్త:

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుండాలలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పాత్రలను పోషించిన విద్యార్థులు హెడ్మాస్టర్‌గా ప్రణీత్‌కుమార, ఆర్జెడిగా భరత్, కలెక్టర్ శిరీష, అడిషనల్ కలెక్టర్ స్పందన, జిల్లా విద్యాధికారిగా మైత్రి, ఎంపీడీఓగా సోనీ, ఎంఈఓగా వైష్ణవి, సర్పంచ్‌గా అజయ్, ఎస్ఎంసి చైర్మన్ ఎండి.అబ్బాస్, ప్రధానోపాధ్యాయులు ఐతరాజు గిరివర్ధన్, ఉపాధ్యాయుల బృందం కూరెళ్ళ రవి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో తోటి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ

గుండాల ప్రభాతవార్త:

వస్తాకొండురు గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను శుక్రవారం ఎంపీడీఓ గార్లపాటి శ్రీనివాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వేసవికాలంలో కూలీలు వడ దెబ్బకు గురి కాకుండా ముందస్తు చర్యగా వారి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఓఆర్ఎస ప్యాకెట్లు అందివ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసచారి, మండల్ టెక్నికల్ అసిస్టెంట్ వడ్లకొండ సోమయ్య, ఫీల్డ్ ఆఫీసర్ రమణ పాల్గొన్నారు.

# నేటి విద్యార్థులే రేపటి భావిభారతపౌరులు

**-ప్రధానోపాధ్యాయుడు రాజిడి రవీందర్‌రెడ్డి**

మోత్కూరు, ప్రభాతవార్త :



మోత్కూరు మండల ప్రజా పరిషత్ పాఠశాలలో స్వయం సపరిపాలనా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజిడి రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ.. నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులుగా దేశానికి సేవలు అందించే సామర్థ్యం పెంపొందించటానికి ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని, పిల్లలకు చిన్నప్పటినుండే తాము గొప్ప స్థాయికి రావాలనే కోరికను పెంపొందించే విధంగా మేము పని చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌గా పంజాల మనస్విని, జిల్లా విద్యాధికారిగా పి.మానస, మండల విద్యాధికారి పి.యశ్వంత్, ప్రధానోపాధ్యాయులుగా బి.నాగరాజు, ప్రెస్ రిపోర్టర్‌గా వైష్ణవి, ఉపాధ్యాయులుగా ఎం.అరవింద్, శ్రీలత, అనూష, ప్రశాంత్, దుర్గశ్రీ, నిహారిక, శివశంకర్, అంకిత, బి.యశ్వంత్, ముఖేష్, మక్సుద్ వారి వారి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు.

# ధ్వజస్థంభ, విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న రామకృష్ణారెడ్డి

మోత్కూరు, ప్రభాతవార్త :



మోత్కూరు మున్సిపాలిటీ పరిధి అంగడి బాజరులోని ఆంజనేయ స్వామి దేవాలయ ఆవరణలో దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో విగ్రహాలు, ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమంలో రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నూతనంగా నిర్మించిన ఆలయానికి దాతల సహకారం మరువలేనిదని, ఆలయ నిర్మాణ కార్యక్రమంలో సహకరించిన దాతలు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తీపిరెడ్డి మేఘారెడ్డి, విగ్రహాల దాత బద్దం రాంనర్సింహ రెడ్డి, తీపరిసెట్టి రాజవీరయ్య, ఎలే ఉప్పలయ్య, నగేష్, కృష్ణ, పల్లేర్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విఫ్

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం వీరారెడ్డి పల్లి గ్రామానికి చెందిన కానుగంటి భాస్కర్ యాదవ్ వివామానికి శుక్రవారం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీత మహేంద్రరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్, ఏఎంసీ డైరెక్టర బద్దు నాయక్, నాయకులు ఏసబోయిన రాజయ్య, చాడ కరుణాకర్ రెడ్డి, భాస్కర్ నాయక, గుంటి శ్రీశైలం, ఎండి.యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వసంతోత్సవం

*మునగాల, మార్చి 10 ప్రభాతవార్త*



మండల పరిధిలోని రేపాల గ్రామంలో వేంచేసిన శ్రీ లక్ష్మీనర్సింహస్వామి కళ్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం వసంతోత్సవం(గాంధోళి) కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ మాజీ ఇంచార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి దంపతులు, నాయకులు వనపర్తి లక్ష్మీనారాయణలు, జడ్పీటీసి కొణతం ఉమా శ్రీనివాస్‌రెడ్డిలు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. ఆలయ అర్చకులు ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పల్లి రమణ వీరారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ పొనుగోటి రంగ, నాయకులు తిపిరిశెట్టి రాజు, ధరావత్ స్వామి, దొంగరి బాబు, బండ్ల కోటయ్య, కందిబండ సత్యనారాయణ, సోమపంగు మోహన్, కృష్ణయ్య, సుంకరి శ్రీను, లక్ష్మణ్, లక్ష్మీనారాయణ, లింగయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి బియ్యం పంపిణీ

*కోదాడ రూరల్, మార్చి 10 ప్రభాతవార్త*




వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో గల గోశాలలో రీజియన్ చైర్మన్ జగిని ప్రసాద్ ఆదేశానుసారం ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్, డైమండ్ స్టార్ పాలకుర్తి గాయత్రి జన్మదినం సందర్భంగా గోపూజ, ఫ్రూట్ కటింగ్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబానికి చెందిన అలివేలుకు 25 కెజిలు బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి యూత్ క్లబ్ అధ్యక్షుడు బెలిదె భరత్, కార్యదర్శి ఉప్పల నవీన్, ఉపాధ్యక్షుడు వంగవీటి భరత్ చంద్ర, కోశాధికారి చల్లా విజయశేఖర్, పైడిమర్రి సతీష్, బండారు శ్రీనివాసరావు, ఇమ్మడి అనంత చక్రవర్తి, నాగ అఖిల్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం

*మునగాల, మార్చి 10 ప్రభాతవార్త*



మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలనా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులుగా ఒక్క రోజు పాత్రలో చక్కగా వ్యవహరించారు. ఉపాధ్యాయ పాత్ర వహించిన విద్యార్థులు తమ తోటి విద్యార్థులకు చక్కగా పాఠ్యాంశాలను భోదించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ కామళ్ల బుచ్చమ్మ గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని, బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దేవాలయాల పూర్వ వైభవానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి

*కోదాడ రూరల్, మార్చి 10 ప్రభాతవార్త*



తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దేవాలయాల అభివృద్ధికి పూర్వ వైభవం తెచ్చిందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని యర్రవరంలోని శ్రీ దూళ్లగుట్ట వైకుంఠ బాల ఉగ్రలక్ష్మి నారసింహ స్వామి వారి నూతన దేవాలయ శంఖుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ తన సతీమణి ఇందిరతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిమాన్విత క్షేత్రంగా వర్ధిల్లుతున్న బాల ఉగ్రనారసింహ స్వామి దేవాలయం అభివృద్ధికి మరింత కృషి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అధికారంలోకి వచ్చిన తరువాత సర్వమతాల విశ్వాసాలకు పెద్దపీట వేస్తున్నారన్నారు. దేవాలయాల అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు కేటాయించి ఆధ్యాత్మికంగా ధర్మరక్షణకు కృషి చేసున్నామన్నారు. పురోహితాన్ని నమ్ముకుని జీవిస్తూ ఎటువంటి ఆదరణ లేని పేద బ్రాహ్మణులకు దూపదీప నైవేద్యాలు నిర్వహించినందుకు గౌరవ వేతనాలు ఇస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో సమాజంలో సంక్షేమం, శాంతి పెరుగుతుందన్నారు. స్వామి వారి కృపతో ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నారు. ఇంతటి మహాత్యం కలిగిన దేవాలయ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నలజాల జగన్నాధం, జడ్పీటీసి మందలపు కృష్ణకుమారి శేషు, సొసైటీ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు, సర్పంచ్ వీరేపల్లి సుబ్బారావు, మండల కోఆప్షన్ సభ్యులు ఉద్దండు, నాయకులు గంట సత్యనారాయణ, కాటంరెడ్డి ప్రసాద్‌రెడ్డి, ఎడ్ల వెంకటేశ్వర్లు, వరదారావు, నాగేందర్, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, బంటు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య సహకార సొసైటీ ఎన్నికలు ప్రశాంతంగా జరపాలి

*మునగాల, మార్చి 10 ప్రభాతవార్త*



మండల పరిధిలోని కలకోవ గ్రామంలో ఈ నెల 14న నిర్వహించే మత్స్య సహకార సొసైటీ ఎన్నికలు ప్రశాంతంగా జరపాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం గ్రామంలోని సీమ గురవయ్య స్మారక భవనంలో సిపిఎం మండల కార్యదర్శి చందా చంద్రయ్య అధ్యక్షతన నిర్వహించిన సిపిఎం పార్టీ జనరల్ బాడీ సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గ్రామంలో మత్స సహకార సొసైటీ ఎన్నిక ఆపడం వలన అధికార పార్టీకి ఏం లాభం చేకూరుతుందని విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో వామపక్ష పార్టీలతో కలిసి పనిచేయాలని రాష్ట్ర నాయకత్వం అంటుంటే గ్రామాల్లో మాత్రం బిఆర్ఎస్ పార్టీ నాయకులు గొడవలకు దారి తీస్తూ దాడులు, దౌర్జన్యాలు చేస్తూ బెదిరింపులకు దిగుతున్నారని ఇలాంటి తప్పుడు పద్దతులు మానుకోవాలని సూచించారు. అధికారంలో ఉన్న బిజెపి మతతత్వాన్ని ప్రేరేపిస్తూ మతవిధ్వేషాలు రెచ్చగొడుతూ సెంటిమెంట్‌ను ఉపయోగించుకుని చిచ్చు పెడుతుందన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన ఎనిమిదిన్నరేళ్లలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, మహిళలకు అనేక రకాలుగా వాగ్దానాలు చేసినప్పటికీ నేటికీ నెరవేర్చలేదన్నారు. నిత్యావసర వస్తువులు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచి సామాన్య ప్రజలపై భారాలు మోపి కార్పోరేట్ శక్తులకు అండగా నిలుస్తుందన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జురెడ్డి, కార్యదర్శిదర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు, నెమ్మాది వెంకటేశ్వర్లు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపి, లక్ష్మి, సైదా, బచ్చలకూరి స్వరాజ్యం, స్టాలిన్‌రెడ్డి, ఉపేందర్, బోనాల మంగయ్య, గోపయ్య, వెంకటాద్రి, వెంకట కోటమ్మ, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న తెలంగాణ ప్రభుత్వం

*కోదాడ టౌన్, మార్చి 10 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలతో పాటు సమానంగా మైనార్టీల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణ పరిధిలోని మెప్మా కార్యాలయంలో మైనార్టీ లోన్‌ల కోసం ధరఖాస్తులు చేసుకున్న వారిలో నుండి అర్హులైన వారిని ఎంపిక చేయుటకు గాను నిర్వహించిన ధరఖాస్తుల పరిశీలన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. మైనార్టీల అభివృద్ధికి కూడా ప్రత్యేక రుణాలు అందిస్తుందని, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా అర్హులైన ఆర్థికంగా వెనుకబడిన మైనార్టీ వర్గాలకు ఆర్థిక సహాయాన్ని అందించడంతో పాటు వ్యాపార యూనిట్లను స్థాపించడానికి ఆర్థిక సహాయ పథకం కింద బ్యాంకులతో రుణాలు ఇప్పించడం ద్వారా పారిశ్రామిక అభివృద్ధికి, యువతకు శిక్షణ, ఉపాధిని అందించడం, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందించడం వారి సామాజిక అభివృద్ధికి, ఆర్థిక పరిస్థితి మెరుగు పడేలా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్లు పెండెం వెంకటేశ్వర్లు ,తిపిరిశెట్టి సుశీల రాజు, ధరావత్ కైలా స్వామినాయక్, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కోనోకార్పస్ మొక్కలతో మానవ జీవకోటికి హాని

*కోదాడ టౌన్, మార్చి 10 ప్రభాతవార్త*

ఏపుగా పెరుగుతూ కంటికి ఇంపుగా కనిపించే కోనోకార్పస్ మొక్కలు పర్యావరణానికి, మానవ జీవకోటికి హాని కలిగిస్తున్నాయని పర్యావరణ పరిరక్షణ ఉద్యమకారుడు కొల్లు లక్ష్మీనారాయణ ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం పట్టణంలోని 21వ వార్డులో మాస్టర్ మైండ్స్ స్కూల్ వద్ద విద్యార్థులతో కలిసి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోనోకార్పస్ చెట్ల ఆకులు, పుప్పొడి వలన ఆస్తమా, శ్వాస, చర్మ సంబంధ వ్యాధులు వంటి సమస్యలు వస్తున్నాయన్నారు. వాటి వేర్ల వలన అత్యంత లోతులో ఉన్న భూగర్భ జలాలు సైతం హరించుకుపోతాయని వృక్ష శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఈ చెట్లపై నిషేధం విధించినప్పటికీ మున్సిపల్, అటవీశాఖ అధికారులు హరితహారంలో ఆ మొక్కలను నాటుతున్నారన్నారు. ప్రైవేట్ వెంచర్లలో విచ్చలవిడిగా పెంచుతుండడం ఆందోళనకరమన్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఈ చెట్లను వేర్లతో సహా సమూలంగా తొలగించాలని ఆయన కోరారు.



# కుల సంఘాలన్నింటిని సంఘటిత పర్చాలి

## -శాసనమండలి చైర్మన్ గుత్తా




మిర్యాలగూడ క్రైం, మార్చి 10 ప్రభాతవార్త

సమాజాభివృద్ధికి తోడ్పడే కుల సంఘాలన్నింటిని సంఘటిత పరాచ్చలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని వైజంక్షన్ దగ్గర 1వ వార్డు యర్ర మాద రాజిరెడ్డి వ్యవసాయ భూమి ప్రక్కన శ్రీ రాజా బహదూర్ వెంకట్రాంరెడ్డి విజ్ఞాన వికాస కేంద్రం రెడ్డి సంక్షేమ భవనానికి తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, నల్లగొండ ఎంపి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర అగ్రోస్ అభివృద్ధి సంస్థ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి , మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, ఎంపిపి నూకళ సరళహన్మంతరెడ్డిరెడ్డి, కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌ఆర్), రెడ్డి సోదరులతో కలిసి సంక్షేమానికి శంకుస్థాపన చేశారు. నిర్వహించారు. అనంతరం మిర్యాలగూడ పట్టణ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు అనుముల మధుసూదన్‌రెడ్డి అధ్యక్షతన



నిర్వహించిన సమావేశంలో అయన మాట్లాడుతూ కులమతాలకతీతగా తమ రెడ్డి సంక్షేమ సంఘం పనిచేస్తుందని, అర్థికంగా వెనుకబడిన వారికి విద్య, ఉపాధి అవకాశాల్లో తమ వంతు సహకారం అందిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రెడ్డి సంక్షేమ భవనాలకు తనవంతు సహకారం ఉంటుందని, వారు తమ అభిరుచులకు అనుగుణంగా చేసే పనులకు అవసరమైన శిక్షణ, నైపుణ్య అభివృద్ధిపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. తెలంగాణలో ప్రధానమైన వృత్తి వ్యవసాయమని, దానిని నమ్ముకునే బ్రతికే తమ సంఘం సభ్యులతో పాటు ఇతర సంఘాల వారిని ప్రోత్సహించామన్నారు. సంక్షేమ భవన నిర్మాణానికి తన ఎంఎల్‌సి నిధుల నుండి రూ.50లక్షల అర్థిక సహాయాన్ని అందజేసినట్లు తెలిపారు. అనంతరం నల్లగొండ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణానికి చెందిన ప్రముఖ సామాజికవేత్త బత్తుల లక్ష్మారెడ్డి సహకారంతో తన కుల ప్రజాప్రతినిధుల అర్థిక సహకారంతో భవన నిర్మాణంలో తనవంతు పాలుపంచుకుంటారన్నారు. రాష్ట్ర అగ్రోస్ చైర్మన్ అభివృద్ధి సంస్థ విజయసింహారెడ్డి మాట్లాడుతూ స్థానిక సంక్షేమ భవన నిర్మాణానికి మిర్యాలగూడ పట్టణానికి చెందిన వెంకట్‌రెడ్డి 10గుంటల స్థలాన్ని ఉచితంగా ఇవ్వడంతో దాతల సహకారంతో అవసరమైన స్థలాన్ని కొనుగోలు చేసి అదే ప్రదేశంలో భవన నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం భవన నిర్మాణానికి విరాళాలు అందజేసిన దాతలు వెంకట్‌రెడ్డి, ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డితో పలువురి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అభ్యాస్ విద్యాసంస్థల చైర్మన్ వంగాల నిరంజన్‌రెడ్డి, కౌన్సిలర్లు శాగం జయలక్ష్మిజలందర్‌రెడ్డి, ముదిరెడ్డి నర్సిరెడ్డి, దేశిడి శేఖర్‌రెడ్డి, రుణాల్‌రెడ్డి, ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, ఎఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, మాజీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ రేపాల పురుషోత్తంరెడ్డితో పాటు నామిరెడ్డి నరేందర్‌రెడ్డి, పాపి చెన్నారెడ్డి , విజేందర్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, సజ్జల రవీందర్‌రెడ్డి, పడిగపాటి శ్రీనివాస్‌రెడ్డి

# ప్రజలు బాధ్యతగా అస్థి పన్ను చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలి

## -మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ భార్గవ్

మిర్యాలగూడ క్రైం, మార్చి 10 ప్రభాతవార్త

ప్రజలు బాధ్యతగా అస్థి పన్ను చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ కోరారు. శుక్రవారం తన చాంబర్‌లో విలేకర్లతో మాట్లాడుతూ ప్రస్తుత అర్థిక సంవత్సరంలో ఐదు కోట్ల 27లక్షల రూపాయలు వసూలు చేసినట్లు తెలిపారు. ఇంకా మూడు కోట్ల 69 లక్షల రూపాయలు వసూలు కావాల్సి ఉన్నాయన్నారు. ఇప్పటి వరకు సుమారు 13కోట్ల మేర బకాయిలు ఉన్నాయని, మొత్తంగా 16 కోట్ల 69లక్ష రూపాయలు అస్థిపన్ను రావాల్సి ఉందన్నారు. ప్రధానంగా ప్రభుత్వ కార్యాలయాలు లక్షల రూపాయలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని చెల్లించాలని ఇప్పటికే అయా శాఖల ఉన్నతాధికారులకు తెలిపినట్లు పేర్కొన్నారు. లక్షరూపాయలు పై చిలుకు బకాయిలు ఉన్న వారికి నోటీసులు జారీ చేస్తున్నామని, ఈనెల చివరి నాటికి అస్థి పన్ను చెల్లించాలన్నారు. లేని పక్షంలో అస్తులను జప్తు



చేస్తామని హెచ్చరించారు. పనులు సకాలంలో చెల్లిస్తే పట్టణంలో అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. పట్టణంలో కోతులు, కుక్కల బెడద నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దోమల నివారణ కోసం ప్రతి రోజు అన్ని వార్డుల్లో ఫాగింగ్ చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రవీంద్రసాగర్, రెవిన్యూ అధికారి కళ్యాణి, శానిటరీ ఇన్స్‌పెక్టర్ వెంకటరమణ, మున్సిపల్ అర్‌ఐ రాకేష్

# రేషన్ డీలర్లు సమయపాలన పాటించకుంటే కఠిన చర్యలు

## -డిప్యూటి తహాశీల్థార్ రామకృష్ణారెడ్డి

మిర్యాలగూడ క్రైం, మార్చి 10 ప్రభాతవార్త

సివిల్‌సప్లయ్ అధికారులు పట్టణంలోని పలు రేషన్ దుకాణాలను శుక్రవారం అకస్మికంగా తనిఖీ చేశారు. షాబునగర్ కాలనీలో నిర్వహిస్తున్న షాపు నెం: 5కి కేటాయించిన బియ్యం నిల్వలను సివిల్‌సప్లయ్ డిప్యూటీ తహాశీల్థార్ రామకృష్ణారెడ్డి తనిఖీ చేయగా రికార్డుల్లో నమోదు చేసిన బియ్యం కంటే 15క్వింటాళ్ల 25కిలోల బియ్యం నిల్వ తక్కువ ఉండడంతో అ షాపు నిర్వాహకుడు గంధం శ్రీనివాస్‌పై 6ఎ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. స్టాక్ నిల్వలను షాపు నెంబర్ 3కి అప్పగించారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రేషన్ డీలర్లు సమయ పాలన పాటించి లబ్ధిదారులకు కోటా మేరకు బియ్యం సరఫరా చేయాలని, అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అయన వెంట అర్‌ఐ సురేందర్‌సింగ్‌లున్నారు.



# కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఢిల్లీలో జరిగే మహాధర్నాకు వేలాదిగా తరలిరావాలి

దామరచర్ల మార్చి 10 ప్రభాతవార్త




దామరచర్ల మండలకేంద్రంలో స్థానిక సిపిఎం కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్మిక కర్షక సిఐటియు సదస్సులో సిపిఎం రాష్ట్ర నాయకులు డబ్బీకార్ మల్లేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్మిక సంఘాలపై రకరకాల చట్టాలను తీసుకు వస్తున్నారని, బ్యాంకులను విలీనం చేస్తూ ఎల్‌ఐసి, రైల్వే, ఓడరేవులను ప్రైవేట్ పెత్తందారులకు కట్టబెట్టేందుకు నల్లచట్టాలను తీసుకు వస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధి విధానాలపై 10 లక్షల మందితో త్వరలో ఢిల్లీలో చేపట్టబోయే ధర్నా కార్యక్రమానికి కార్మికులందరు తరలిరావాలని కోరారు. ఈ కార్య క్రమంలో పాపానాయక్, లావుడ్య ఎర్రానాయక్, బైరం దయానంద్, వినోద్, శ్రీను, సైదా, అంజయ్య, గోపి,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందించిన కస్తూరి ఫౌండేషన్



దామరచర్ల మార్చి 10 ప్రభాతవార్త

మండలంలోని వాడపల్లి హైస్కూల్‌లో కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం 10వ తరగతి విద్యార్థులకుఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ చరణ్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలల అభివృద్ధికి చేతనైన సహాయం చేస్తున్నామని, విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి.వెంకటేశ్వర్లు,గుడపాటి కోటయ్య, నాగమణి, సునీత, రాంరెడ్డి, స క్రు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ చైతన్యానికి నాంది పలికిన వీర వనిత సావిత్రిభాయి పూలే

దామరచర్ల మార్చి 10 ప్రభాతవార్త

అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం వారిలో చైతన్యం కోసం పాటు పడింది మొట్ట మొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిభాయి పూలే అని ఎస్‌ఎఫ్‌ఐ మండల కార్యదర్శి వీరన్ననాయక్ అన్నారు. పూలే వర్ధంతి సందర్భంగామండలకేంద్రంలోని స్థానిక కస్తూరిబా గాంధీ పాఠశాలలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మహిళ అణిచివేతకు గురవుతున్న ఆనాటి కాలంలోనే భర్త జ్యోతిరావు పూలే అడుగు జాడలలో నడుస్తూ సామాజిక దురాగతాలపై మహిళ హక్కులకోసం పోరాడిన వీరవనిత సావిత్రి భాయి అన్నారు. నేటి తరం ఆమె పోరాట ప్రతిభను పుణికి పుచ్చుకొని అభివృద్ధిలో దూసుకుపోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, మహేష్, ఆరీఫ్, అనిత, శిరీష, హారిక తదితరులు పాల్గొన్నారు.

# సంత వేలం వాయిదా

తిరుమలగిరి 10 ప్రభాతవార్త

తిరుమలగిరి మున్సిపాల్టీ పరిధిలోని ప్రతి బుధవారం నిర్వహించే వారంతపు సంత వేలం పాట వాయిదా పడింది. మున్సిపాల్టీ అధికారులు శుక్రవారం సంత వేలం పాట నిర్వహించగా కాంట్రాక్టర్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేలం పాట రాకపోవడంతో సంత వేలం పాటను వాయిదా వేశారు. తదుపరి తేది ప్రకటించిన తర్వాత వేలం పాట ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను, జూనియర్ అసిస్టెంట్ ఖదీర్, సిబ్బంది, వేలం కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# మెట్ట వరిసాగుతో అధిక దిగుబడి

*మాడ్గులపల్లి, మార్చి 10 ప్రభాతవార్త:*

అధునాతన పద్ధతిలో మెట్ట వరిసాగుతో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించవచ్చునని డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ మేనేజర్ పృథ్వి అన్నారు. మాడ్గులపల్లి మండలం ఇందుగుల గ్రామంలో రైతు, బిఆర్ఎస్ పార్టీ మండల కార్యనిర్వాహక కార్యదర్శి కట్టా దామోదర్‌రెడ్డి సాగు చేసిన మెట్టవరి క్షేత్రాన్ని రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అస్సాం అగ్రికల్చర్ యూనివర్సిటీ, ఐఎఫ్‌డిసి, సైంటిస్టుల బృందం సందర్శించారు. ఈ సందర్భంగా కట్టా దామోదర్‌రెడ్డి సాగు చేసిన మెట్ట వరి పంటను పరిశీలించారు. డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ మేనేజర్ పృథ్వి ఏరియా మేనేజర్ వీరస్వామి మాట్లాడుతూ మెట్టపద్ధతిలో వరిపంటను సాగు చేయడం ద్వారా రైతులకు పెట్టుబడి భారం తగ్గడంతో వేరు వ్యవస్థ బలంగా ఉండటంతో అధిక దిగుబడి రావడంతో పాటు మొక్కకు రోగ నివారణ శక్తి అధికంగా



ఉంటుందని తెలిపారు. మెట్ట ప్రాంత రైతులు మెట్ట వరిసాగు విధానంతో పంటలను సాగు చేసి తక్కువ పెట్టుబడులు, విస్తీర్ణంలో, అత్యధిక దిగుబడి సాధించాలని కోరారు.

## ఘనంగా వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ గాయత్రి జన్మదిన సంబరాలు

*నేరేడుచర్లటౌన్ మార్చి 10 ప్రభాతవార్త*

వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ పాలకుర్తి గాయత్రి జన్మదిన సంబరాలను శుక్రవారం నేరేడుచర్లలో వాసవి వనితాక్లబ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జన్మదిన కేక్ కట్ చేసి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక వృద్ధాశ్రమంలో వృద్ధమహిళలకు చీరెలు పంపిణీ చేసి మొక్కలు నాటి గోమాతకు పూజలు చేశారు. స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో రోగులకు పండ్లు,బ్రెడ్, నిరుపేదకు 5కిలోల బియ్యం,నెల రోజులకు సరిపడా నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. పక్షులు వేసవితాపాన్ని తట్టుకునేలా బిందెలు ఉంచారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ గరిణె అరుణ, డిస్ట్రిక్ట్ ఇంఛార్జ్ కందిబండ వాసంతి, వాసవి వనితాక్లబ్ అధ్యక్షులు కొత్త లక్ష్మణ్, వీరవెల్లి శ్రీలత కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పొలిశెట్టి సంధ్య, కో



శాధికారులు ఈగా భాగ్యలక్ష్మి, పొలిశెట్టి అశోక్, గరిణె వాసు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగుపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలి

*నేరేడుచర్లటౌన్ మార్చి 10 ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమంపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని హుజూర్‌నగర్ ఆర్డీవో వెంకారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని విద్యానగర్‌లో కొనసాగుతున్న కంటి వెలుగు శిభిరాన్ని తనిఖీ చేసిన సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకునే విధంగా చైతన్యం చేయాలన్నారు. ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడంతోపాటు అవసరమైన వారికి కంటి అద్దాలను కూడా అందిస్తున్నారని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కంటి పరీక్షల రిజిస్టర్‌ను పరిశీలించారు. ప్రతిరోజు సుమారు 150 నుండి 200 వరకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి పున్నా నాగిని, ఆర్ఐ ప్రవీణ్‌కుమార్, వైద్యసిబ్బంది

## స్వపరిపాలన దినోత్సవంలో ఆకట్టుకున్న పినాకిల్ విద్యార్థులు

*నేరేడుచర్లటౌన్ మార్చి 10 ప్రభాతవార్త*



నేరేడుచర్లలోని పినాకిల్ పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు అత్యంత ఉత్సాహంగా జరుపుకున్నారు. విద్యార్థినీ, విద్యార్థులు ఒకరోజు ఉన్నతాధికారులుగా, ప్రజాప్రతినిధులుగా, ఉపాధ్యాయులుగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పినాకిల్ విద్యాసంస్థల చైర్మన్ షేక్ మదార్ మాట్లాడుతూ విద్యాలయాలు కేవలం విజ్ఞానాన్ని అందించే కేంద్రాలే కాకుండా ధైర్యంగా చర్చలు, విమర్శల భావాలతో పోటీ పడే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. ఉత్తమ సమాజం కోసం విద్యార్థులను తీర్చిదిద్దేది ఉపాధ్యాయుడేనని ఉత్తమంగా వ్యవహరించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. దేశ భవిష్యత్ తరగతి గదిలోనే నిర్ణయించబడుతుందని పేర్కొన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఈనెల 12న జరిగే జాతరకు ముస్తాబైన పొలిమేర ముత్యాలమ్మ దేవాలయం

*దామరచర్ల మార్చి 10 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన దామరచర్ల, తాళ్లవీరప్పగూడెం శివార్లలో వెలసియున్న పొలిమేర ముత్యాలమ్మ తల్లి జాతరను నిర్వహించేందుకు ఆలయ కమిటి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా రంగులతో తీర్చిదిద్దారు. భక్తుల పాలిట కోరిన కోరెకలు తీర్చే కొంగు బంగారమై విరాజిల్లుతున్న పొలిమేర ముత్యాలమ్మ తల్లి జాతరను ప్రతి ఏటా ఫాల్గుణ పంచమినాడు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ జాతరకు చుట్టు పక్కలఆరు గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు హాజరై తమ ముడుపులను చెల్లించుకుంటారు. జాతర సందర్భంగా ప్రత్యేక తీర్థప్రసాదాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను చేపట్టారు.



## బిఎల్ఆర్, శ్రీనివాస కళ్యాణమస్తు కానుక పంపిణీ

*మాడ్గులపల్లి, మార్చి 10 ప్రభాతవార్త:*



మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో సామాజికవేత్త బత్తుల లక్ష్మారెడ్డి బ్రదర్స్ ఆధ్వర్యంలో పేదింటి ఆడపిల్లల వివాహం సందర్భంగా శ్రీ శ్రీనివాసకళ్యాణ శుభమస్తు పేరిట అందిస్తున్న కనుక బడుగు బలహీన వర్గాలకు బాసటగా నిలుస్తుందని ఇస్కబావిగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు మంచికంటి నాగిరెడ్డి అన్నారు. మాడ్గులపల్లి మండలం ఇస్కబావిగూడెం గ్రామానికి చెందిన మందడి సువర్ణ కూతురు మాధురి వివాహం సందర్భంగా మిర్యాలగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి బ్రదర్స్ అందించిన శ్రీ శ్రీనివాస్ కళ్యాణమస్తు కానుకను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్లూరి వెంకట్‌రెడ్డి, వార్డు సభ్యుడు పుట్ట రాజయ్య, మడ్డి సుధాకర్‌గౌడ్, పుట్ట వెంకన్నగౌడ్, ఎల్లయ్యగౌడ్, మంచికంటి రాంరెడ్డి, పోతురాజు ప్రభాకర్, తంగేళ్ల సురేందర్‌రెడ్డి, పోతురాజు అంజయ్య, పుట్ట జానిగౌడ్, కొలను పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## రావులపెంటలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



*వేములపల్లి, మార్చి 10 ప్రభాతవార్త:*

మండలంలోని రావులపెంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంగళ మాట్లాడుతూ విద్యార్థులు ఈరోజు నిర్వర్తించిన పాత్ర భవిష్యత్తులో వారు పోషించిన పాత్రలో ఒదిగిపోయేలా కృషి చేసి మంచి పౌరులుగా ఎదగాలని కోరారు. స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు శ్రీవాణి ప్రాధానోపాధ్యాయురాలిగా, గవర్నర్‌గా వాణి, విద్యాశాక మంత్రిగా సౌజన్య, కలెక్టర్‌గా భవ్య, పార్లమెంట్ సభ్యుడుగా ఈశ్వర్, ఎమ్మెల్యేగా శివమణి,డిఈఓ స్పందన ఉపాధ్యాయులుగా చరణ్, హోమేష్, శ్రీలతలు పోషించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగన్మోహన్, వినోద్‌కుమార్, కృష్ణయ్య, చైతన్యలత, నల్లమేకల వెంకయ్య, గుడిపాటి కోటయ్య, విజయ నిర్మల, కరీం, సక్కుబాయి, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈతపట్టిన వరిపొలాలను పరిశీలించిన కెవికె శాస్త్రవేత్త



*వేములపల్లి, మార్చి 10 ప్రభాతవార్త:*

వేములపల్లి మండలం సల్కునూరు, మాడ్గులపల్లి మండలం కల్వలపాలెం గ్రామాలలో త్వరగా ఈత పట్టిన వరి పొలాలను శుక్రవారం కెవికె శాస్త్రవేత్తలు డాక్టర్ రాములమ్మ, డాక్టర్ శివప్రసాద్‌లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి మండల వ్యవసాయాధికారి మేకల బుషంద్రమణి, మాడ్గులపల్లి మండల వ్యవసాయాధికారి ధీరావత్ సైదానాయక్, ఏఈఓలు బంటు సంతోష్, దీరావత్ నితిన్, రైతులు గుంటోజు శ్రీనివాసచారి, చాడ శ్యాం, వడ్డే శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయిపూలేను ప్రతి మహిళ ఆదర్శంగా తీసుకోవాలి

సావిత్రిబాయిపూలేను ప్రతి మహిళ ఆదర్శంగా తీసుకోవాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు మాద్దుల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్థానిక షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం డివిజన్ కార్యాలయంలో చదువుల తల్లి సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త డాక్టర్ జాడి రాజు, సంఘం ప్రధానకార్యదర్శి కొత్తపల్లి బాబురావు, వివిధ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.





**సావిత్రిపూలేకు ఘనంగా నివాళులు:**

మిర్యాలగూడ విద్యుత్‌శాఖ డివిజనల్ కార్యాలయ ఆవరణంలో శుక్రవారం ధృవతార సావిత్రిబాయిపూలే 126వ వర్ధంతి సందర్భంగా విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విద్యుత్ అధికారులు, ఉద్యోగులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి, నల్లగొండ జిల్లా అధ్యక్షులు మారం శ్రీనివాస్, డివిజనల్ ఇంజనీర్ అయితబోయిన వెంకటేశ్వర్లు, అధికారులు జ్యోతికుమార్, బీసం దానయ్య, ఎల్‌వి సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, బాలు, ఎం.నికిత, ఉదయ్‌కుమార్, ఉద్యోగులు కోట జాన్, బచ్చు రామచందర్,హరికిషన్, కృష్ణారెడ్డి, పాండురంగ, బాబురావు క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత వస్త్రాలను ఆదరించి చేనేతకు చేయూతనివ్వాలి

## అదనపు కలెక్టర్ కుష్బూగుప్తా

మిర్యాలగూడ అర్బన్, మార్చి 10(ప్రభాతవార్త)

చేనేత వస్త్రాలను ఆదరించి చేనేతకు చేయూతనివ్వాలని నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ కుష్బూగుప్తా అన్నారు. శుక్రవారం పట్టణంలోని రెడ్డికాలనీలో గల సమిడి వీరారెడ్డి కళ్యాణమండలంలో కళాభారతి చేనేత హస్తకళ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన నాబార్డ్ గ్రామీణ మేళాను ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఉత్పత్తిదారులచే నేరుగా గ్రామీణ మేళలో విక్రయాలు జరుగుతున్నాయని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం గ్రామీణ మేళాలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌లను ఆమె సందర్శించారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ డిడిఎం సత్యనారాయణ, వినయ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ రవీంద్రసాగర్, గ్రామీన వికాస్ బ్యాంక్ రీజినల్ మేనేజర్ పెండెల శ్రీనివాస్‌లు, లీడ్ బ్యాంక్ మేనేజర్ తూడి శ్రామిక్, డిఆర్‌డి ఏడిపిఎం రామలింగయ్య, కళాభారతి చేనేత హస్తకళ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు, నిర్వాహకులు జల్లా సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ ఎన్.కిశోర్ తదితరులు పాల్గొన్నారు.



# సంపూర్ణ అంధత్వ నిర్మూలన ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ,మార్చి10,(ప్రభాతవార్త):


సంపూర్ణ అంధత్వ నిర్మూలన ప్రభుత్వ లక్ష్యం అని దేవరకొండ శాసనసభ్యులు , బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం దేవరకొండ మండలంలోని కమలాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రవీంద్రకుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన కంటివెలుగు కార్యక్రమం ప్రపంచంలో ఎక్కడాలేదన్నారు. మానవ శరీరంలో అన్నిటికంటే కళ్ళు ప్రధానమని తెలిసికూడా చాలామంది కంటి చూపు పట్ల నిర్లక్ష్యం వహిస్తూ శాశ్వతంగా చూపుకోల్పోతున్నారని , వారిని చైతన్యపరిచి ఆదుకోవాలని ముఖ్యమంత్రి కెసిఆర్ ఆలోచననుండి పుట్టినదే కంటివెలుగు కార్యక్రమం అని తెలిపారు. ఆసుపత్రికి వెళ్లడానికి నిర్లక్ష్యం వహిస్తున్నవారికోసం నేరుగా గ్రామాలలో శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. వైద్యఆరోగ్యశాఖ చేస్తున్నకంటివెలుగు ఉద్యమంలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. కెసిఆర్ ప్రారంభించిన కంటివెలుగు దేశంమొత్తానికి వెలుగునిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి మారుపాకుల అరుణ సురేష్ గౌడ్, వైస్‌ఎంపిపి చింతపల్లి సుభాష్, స్థానిక సర్పంచ్ రేపాని ఇద్దయ్య, ఎంపిడివో శర్మ, జర్పుల సరియా ,కాశీరెడ్డి రవీందర్‌రెడ్డి అనుపటి లక్ష్మయ్య, కేసిరెడ్డి వెంకట్‌రెడ్డి, జైహింద్‌రెడ్డి, బొడ్డుపల్లి కృష్ణ, వాగ్య, కోటేష్, సుదర్శన్,లాలురెడ్డి, భిక్షమయ్య, పల్లా శ్రీను, శిమర్ల యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ,మార్చి10,(ప్రభాతవార్త):

సైనిక్ స్కూల్‌లో ర్యాంకులు సాధించిన విద్యార్థులను దేవరకొండ శాసనసభ్యులు , బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అభినందించారు. జ్ఞాన సరస్వతి కోచింగ్ సెంటర్‌లో కోచింగ్ తీసుకుని 4గురు విద్యార్థులు సైనిక్‌స్కూల్లో ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యార్థులను సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి విద్యార్థులు రేపటి భావిభారత పౌరులని అన్నారు. ముమ్ముందు మరెన్నో ర్యాంకులు సాధించాలని, మంచి పౌరులుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి మారుపాకుల అరుణ సురేష్ గౌడ్ కౌన్సిలర్ మూడవత్ జయప్రకాష్ నారాయణ, మాజీ సర్పంచ్ రాములు, కటం వెంకటయ్యగౌడ్, బొడ్డుపల్లి కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.



# నేడు స్కాలర్‌షిప్ టెస్ట్

త్రిపురారం, మార్చి 10 (ప్రభాతవార్త)

మండలంలోని కంపసాగర్ శివారులో గల శాంతినికేతన్ జూనియర్ కళాశాలలో ఈనెల 11న ఉదయం 10గంటలకు మెగా స్కాలర్‌షిప్ టెస్ట్ ఎలాంటి రుసుము లేకుండా నిర్వహిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ బాసిరెడ్డి అకిరెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ 2023-24 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు ర్యాంకుల వారీగా బహుమతులు అందజేయడంతో పాటు మా కళాశాలలో ఇంటర్ ప్రవేశం పొందే విద్యార్థులకు టాలెంట్ టెస్ట్‌లో పొందిన మార్కుల ఆధారంగా ఫీజు రాయితీలు ఇవ్వబడుతుందన్నారు. పరీక్షకు హాజరైన విద్యార్థులకు ఉచిత భోజనంతో పాటు ప్యాడ్స్ పెన్నులు అందజేయనున్నట్లు తెలిపారు. ఆయన వెంట లక్ష్మారెడ్డిలున్నారు.

# కంటి వెలుగు కేంద్రం ప్రారంభం



త్రిపురారం, మార్చి 10 (ప్రభాతవార్త)

మండలంలోని మాటూర్ గ్రామంలో కంటి వెలుగు 2వ విడత కార్యక్రమాన్ని మండల వైద్యాధికారి డాక్టర్ ఆర్.శంకర్, సర్పంచ్ వాంకుడోతు లలితా, ఎంపిటిసి రవితో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18ఏళ్లు పైబడిన వారందరు కంటి సమస్యలపై కేంద్రాలో్లో పరీక్షలు చేయించి ఉచితంగా మందులు, అద్దాలు పొందాలన్నారు. కార్యక్రమంపై స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంజీవ్, నాయకులు మడుపు వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ పోలగాని నరిసింహ్మ, వెంకట్రామనాయక్, పాండునాయక్, ఎఎన్ఎం జ్యోతి, ఆశాకార్యకర్తలు వెంకాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే వర్ధంతి

## బిఎస్పీ ఆధ్వర్యంలో :



కొండమల్లేపల్లి,మార్చి10,(ప్రభాతవార్త):

సావిత్రిబాయి పూలే 126వ వర్ధంతిని దేవరకొండ నియోజకవర్గ కమిటి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి బిఎస్పీ దేవరకొండ అసెంబ్లీ అధ్యక్షుడు రమావత్ రమేష్ నాయక్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొట్టమొదటి ఉపాధ్యాయురాలైన సావిత్రిబాయి పూలే తన జీవితాన్ని బడుగు బలహీనవర్గాలకు అంకితం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వై.రాజారావు, దేవరకొండ మహిళా కన్వీనర్ కొండ లలిత, పట్టణ ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఇమ్రాన్‌ఖాన్, నరసర్లపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు నల్ల శ్రీకాంత్, మంగు నాయక్,జవహర్‌లాల్, అంజి, శ్రీను , పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే 126వ వర్ధంతి

కొండమల్లేపల్లి,మార్చి10,(ప్రభాతవార్త):

చదవులతల్లి సావిత్రిబాయి పూలే 126వ వర్ధంతిని ఆలిండియా సమతాసైనిక్ దళ్ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు చిట్యాల గోపాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కొండమల్లేపల్లి చౌరస్తాలోగల అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన సావి త్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లాఉపాధ్యక్షుడు ఏకుల సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అని,భారత సంఘ సంస్కర్త, నిమ్నవర్గాల అభ్యున్నతి కృషి చేసిన గొప్ప మహిళ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి అంబికా శ్రీను, ఉపాధ్యక్షుడు ఏకుల అంబేద్కర్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం



**కొండమల్లేపల్లి,మార్చి10,ప్రభాతవార్త:** కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వపరిపాలనా దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ప్రధానోపాద్యాయులు మంద సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 150మందిబాలబాలికలు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను కనబరిచారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. స్వపరిపాలనా దినోత్సవంలో డిఇవోగా స్టెల్లా రాణి, కలెక్టర్‌గా కె.సరీన్, హెచ్‌ఎంగా ప్రణతి,,డిప్యూటి డిఈవోగా మానసలు బాధ్యతలు నిర్వర్తించారు. ఉపాద్యాయులు సిహెచ్ శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, కొర్ర లోక్యానాయక్, నల్లా నరసింహ, శ్రీపతిరావు, అక్కిరెడ్డి నీరజ, సౌజన్య,కలమ్మ, రమాదేవి, కవిత, జనార్థన్ రెడ్డి,ఎబినైజర్ సరస్వతి, చంద్రయ్య, జగదీష్, సూర్యదేవకుమార్, సీతారాం, సైదానాయక్, అజార్ అలీ, ఈదయ్య , నరసింహాచారి, గణేష్, లింగారెడ్డి, నహిదశమి లక్ష్మి, ఉమామహేశ్వరి, మంజుల,సమ్రీన్, పిజె.నరసింహారావు, సంపత్‌కుమార్, లక్ష్మయ్య, శ్రీనయ్య, సుదాకర్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# యాదవులను ఆర్థికంగా బలోపేతం చేయడమే బిఆర్ఎస్ లక్ష్యం

**చౌటుప్పల్, మార్చి 10 ప్రభాతవార్త** యాదవ సోదరులను మరింత ఆర్థికంగా బలోపేతం చేయాలన్న లక్ష్యంతోనే సిఎం కేసిఆర్ సహసోపేతమైన నిర్ణయం తీసుకుని రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారని స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, షిప్ అండ్ గోట్ డెవలప్‌మెంట్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్‌లు అన్నారు. మండలంలోని మందోళ్లగూడెంలోని పెంపకం దారులకు రెండో విడత జీవాల పంపిణీ కార్యక్రమానికి వారు ముఖ్య అతిధిగా పాల్గొని లబ్దిదారులకు జీవాలు, వాటికి సంబంధించిన దానాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ మందోళ్లగూడెంలో రెండో విడత జీవాల పంపిణీకి హాజరు





కావడం సంతోషంగా ఉందన్నారు. మునుగోడు నియోజవకర్గంలో మొత్తం రూ.93 కోట్లు లబ్దిదారుల ఖాతాల్లో రూ.1.58 లక్షలు చొప్పున జమ చేయడం జరిగిందన్నారు. లబ్దిదారులే నేరుగా తెలంగాణలో కాకుండా ఇతర రాష్ట్రాలకు వెళ్లి జీవాలను కొనుగోలు చసుకునే విధంగా ప్రభుత్వం వ్యసలుబాటు కల్పించిందన్నారు. దేశంలో ఎక్కడా యాదవులకు ఈ తరహాలో జీవాలను అందించిన దాఖలాలు లేవన్నారు. పార్టీలకు అతీతంగా పెంపకం దారులందరికీ ఈ పథకంను వర్తింపజేయడం జరుగుతుందన్నారు. ఫిష్ అండ్ గోట్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ మాట్డాఉతూ కేంద్ర ప్రభుత్వం పెట్రో, గ్యాస్ ధరలను పెంచుతూ పోతూ సామాన్య ప్రజల నడ్డి విరుస్తుందన్నారు. యాదవ, కురుమ సంఘ నాయకులు ఆర్థికంగా ఎదగాలి అన్న లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. దీన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. త్వరలోనే మునుగోడు నియోజకవర్గంలోని మొత్తం లబ్దిదారులకు జీవాలను అందించడం జరుగుతుందన్నారు. సర్పంచు బూర్గు చంద్రకళ కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, ఎంపిటిసి వెంకటేశం, ఉప సర్పంచు బోరెం ప్రకాష్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు నిరంజన్, ఢిల్లీ మాదవరెడ్డి, పర్వతాలు, అయోధ్య, కృష్ణ, బోరెం శేఖర్‌రెడ్డి, బాలరాజు తదితరులున్నారు.

# తెలంగాణలో మద్యం వ్యాపారులకు ఇచ్చే విలువ రైతులకు ఇవ్వడం లేదు

**చౌటుప్పల్, మార్చి 10 ప్రభాతవార్త** రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం మద్యం వ్యాపారులకు ఇస్తున్న విలువ రైతులకు ఇవ్వడం లేదని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామనగోని శంకర్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ఏసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్‌బాబులు అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు శుక్రవారం బిజెపి కిసాన్ సెల్ ఆద్వర్యంలో రైతు దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ రైతుల పట్ల ప్రభుత్వం వివక్షత చూపుతుందన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని, దీంతో అప్పుల ఊబిలోకి రైతులు వెళ్లి ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. ఇప ్పటికైనా ప్రభుత్వం లక్ష రైతు రుణమాఫీని ఏక కాలంలో అమలు చేసి రద్దు చేయాలన్నారు. ధరణి పోర్టర్‌లో తప్పులను సరి చేస్తూ రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను అందజేయాలన్నారు. అనంతరం సినియర్ అసిస్టెంట్ రాజేష్‌కు



వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ సెల్ మండల అధ్యక్షులు బండారు మహేందర్‌ఎడ్డి, సప్పిడి లింగారెడ్డిల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాలకుర్ల జంగయ్య, బాతరాజు సత్యం, మునగాల తిరుపతిరెడ్డి, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, దాసోజు భిక్షమాచారి, కంది దాన్‌రెడ్డి, కె.కల్పన, ఊడుగు యాదయ్య, సత్యనారాయణ, మల్లేశం, ఐలయ్య, సుధాకర్‌రెడ్డి, మల్వేం, యాదయ్య పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# వాయిదా పడిన పశువుల సంత వేళం

**బీబీనగర్, మార్చి 10 ప్రభాతవార్త** బీబీనగర్ మండలం కొండమడుగులోని పశువుల సంతకు 2023-24 సం.రానికి పశువుల సంత రహదారి ఫీజు వసూలు చేయడం కోసం బహిరంగ వేళం, సైకిల్ మోటార్ స్టాండ్ వేళంలను సర్పంచు కడెం లతా రాజేష్‌బాబు అధ్యక్షతన ఎంపిఓ దినకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కాగా పశువుల సంత వేళంను ఈ నెల 14కు వాయిదా వేసినట్లు పంచాయతీ కార్యదర్శి కేతావత్ అలివేలు తెలిపారు. గత సం.రం కంటే తక్కువ పాట రాడంతో వాయిదా వేసినట్లు తెలిపారు. మోటార్ సైకిల్ స్టాండ్ వేళం పాట నిర్వహించగా మమ్మద్ మోసిన్ రూ.4.90 లక్షలకు పాట పాడి



దక్కించుకున్నాడు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి, ఉప సర్పంచు రంగ కృష్ణవేణి గోపాల్‌గౌడ్, వార్డు సభ్యులు తదితరులున్నారు.


# ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం

**కొండమల్లేపల్లి,మార్చి10,ప్రభాతవార్త:** కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వపరిపాలనా దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ప్రధానోపాద్యాయులు మంద సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 150మందిబాలబాలికలు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను కనబరిచారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. స్వపరిపాలనా దినోత్సవంలో డిఇవోగా స్టెల్లా రాణి, కలెక్టర్‌గా కె.సరీన్, హెచ్‌ఎంగా ప్రణతి,,డిప్యూటి డిఈవోగా మానసలు బాధ్యతలు నిర్వర్తించారు. ఉపాద్యాయులు సిహెచ్ శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, కొర్ర లోక్యానాయక్, నల్లా నరసింహ, శ్రీపతిరావు, అక్కిరెడ్డి నీరజ, సౌజన్య,కలమ్మ, రమాదేవి, కవిత, జనార్థన్ రెడ్డి,ఎబినైజర్ సరస్వతి, చంద్రయ్య, జగదీష్, సూర్యదేవకుమార్, సీతారాం, సైదానాయక్, అజార్ అలీ, ఈదయ్య , నరసింహాచారి, గణేష్, లింగారెడ్డి, నహిదశమి లక్ష్మి, ఉమామహేశ్వరి, మంజుల,సమ్రీన్, పిజె.నరసింహారావు, సంపత్‌కుమార్, లక్ష్మయ్య, శ్రీనయ్య, సుదాకర్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.


# జైకేసారంలో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

**చౌటుప్పల్, మార్చి 10 ప్రభాతవార్త**



చౌటుప్పల్ మండలం జైకేసారం గ్రామంలోని ప్రాధమిక పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. ఒకరోజు పాటు విద్యార్థులే అధికారులుగా, ప్రజా ప్రతినిధులుగా, ఉపాద్యాయులుగా సమర్ధవంతంగా విధులు నిర్వహించి సభికులను ఆకట్టుకున్నారు. కలెక్టర్‌గా పి.అశ్విత, డిఇఓగా ఎ.మణిశరణ్య, జెడ్పీ చైర్మన్‌గా భువన, అడిషనల్ కలెక్టర్‌గా జి.తులసి, పాఠశాల హెచ్‌ఎంగా పి.ఉమేష్‌లు వ్యవహారించారు. ఉత్తమ ప్రతిభ కనపర్చిన వారిని సర్పంచు కె.సైదులు, ఎంపిటిసి ఎం.శ్రీశైలం, ఎస్ఎంసి చైర్మన్ ఎ.రాణి, వైస్ చైర్మన్ నిర్మల, ఉప సర్పంచు యమునలు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కె.మల్లేశం, ఉపాధ్యాయులు ఎస్.భూపాల్‌రెడ్డి, బి.సునంద, ఎ.అవనిజ తదితరులున్నారు.

# దోబీగాట్లకు నిధుల విడుదల పట్ల రజకుల హర్షం

**చౌటుప్పల్, మార్చి 10 ప్రభాతవార్త**



రజకుల సంక్షేమానికై సిఎం కేసిఆర్ పెద్దపీఠ వేస్తున్నారని రజక సంక్షేమ సంఘం ప్రతినిధులు అన్నారు. దోబీగాట్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జిఓ జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం స్థానిక చాకలి ఐలమ్మ విగ్రహంకు పూలమాలలు వేసిన అనంతరం సిఎం కేసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశానికే రోల్ మోడల్‌గా ఆధునికంగా రూ.282 కోట్లతో దోబీగాట్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా నాయకులు బాతరాజు యాదగిరి, కానుగు శివ, మలిగె బాలక్రిష్ణ, మలిగె మధు, మల్లేశం, పక్కీరు, గంగయ్యకుమార్, రాజు, మలిగె రమేష్, నర్సింహా, అక్కెనపల్లి శివ, కేతరాజు శంకర్, కానుగు శ్రీకాంత్ తదితరులున్నారు.

## అల్లందేవిచెర్వులో గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులు ప్రారంభం

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 10 (ప్రభాతవార్త)
సంస్థాన్‌నారాయణపురం మండలంలోని అల్లందేవిచెర్వు గ్రామానికి నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను శుక్రవారం ఆ గ్రామ సర్పంచ సుర్వి యాదయ్యగౌడ్ భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కేసిఆర్ నాయకత్వంలో అన్ని గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని, పంచాయతీ భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసిన మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, జగదీష్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఇందుకు సహకరించిన ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికు



ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సందీప్‌రెడ్డి, కార్యదర్శి దశరథ, వార్డు సభ్యులు ముక్కెర్ల స్వామి, గుండు రాజు, సుర్వి అండాలు, గోదుమగడ్డ శేఖర్‌రెడ్డి, కారోబార్ ఏర్పుల రమేష్, సుర్వి నర్సింమా, లింగస్వామి, గుండు లింగయ్య, సురేష్, దూసరి శ్రీనివాస్ తదితరులున్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో రైతు దీక్ష

నకిరేకల్, మార్చి 10 (ప్రభాతవార్త)
బీజేపీ నకిరేకల్ పట్టణంలో కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతు దీక్ష కార్యక్రమాన్ని మెయిన్ సెంటర్‌లో కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు నలిమేల లక్ష్మయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రైతుల రుణమాఫీ వెంటనే మాఫీ చేయాలని, కరెంటు కోతలను వెంటనే ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. ధరణి పోర్టర్లని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాబోయేరోజుల్లో కిసాన్ మోర్చా తరపున పెద్ద ఎత్తున రాస్తారోకోలు, ధర్నాలు, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి గుడుగుంట్ల సాయన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల రమేష్, జిల్లా



ఉపాధ్యక్షులు అయితగోని అనిత, పట్టణ అధ్యక్షులు పల్స శ్రీనుగౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి మైల శ్రీనివాస్, గుర్రం నాగచంద్రు, నారగోని వెంకటేశ్వర్లు, చినేని జానీ, మిర్యాల యాదగిరి, నిమ్మల ఉమా, చెనగోని సైదులు, కనుకు మనోహర్, చిలమ్మల రాంబా బు, సోమ య్య, రవి, రాములు, లింగయ్య పాల్గొన్నారు.

## ఎంఎల్‌సిగా మాణిక్‌రెడ్డిని గెలిపిద్దాం

డిండి, మార్చి 10 (ప్రభాతవార్త)
మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ శాసనమండలి ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పాపన్న గారి మాణిక్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని టిఎస్‌యుటిఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం డిండి మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించి ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా ట్రెజరర్ నర్రా శేఖర్‌రెడ్డి గారు మాట్లాడుతూ మాణిక్‌రెడ్డి విజయం విద్యా ఉపాధ్యాయ రంగానికి ఎంతో మేలు చేస్తుందని ఇలాంటి వ్యక్తులు శాసనమండలిలో ఉండాల్సిన అవసరాన్ని మనమందరం గుర్తించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా




సాంస్కృతిక కన్వీనర్ గిరి యాదయ్య, మండల అధ్యక్షులు గండమల్ల రామారావు, మండల ఉపాధ్యక్షులు ఎం.సుజాత, ప్రధాన కార్యదర్శి నారోజు పవన్ పాల్గొన్నారు.

# సిఎం సహాయనిధి నిరుపేదలకు వరం

## ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కట్టంగూర్, మార్చి 10 (ప్రభాతవార్త)
ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిరుపేదలకు వరమని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. శుక్రవారం కట్టంగూర్ మండలంలోని 22 మంది లబ్ధిదారులకు సిఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.9.50లక్షల విలువైన చెక్కులను క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరంలా మారిందని ఎంతో మంది నిరుపేద ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం అందుతుందన్నారు. సీఎం సహాయనిధి పేదలకు వరం వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత లేని పేద ప్రజలందరు సీఎం రిలీఫ్‌ఫండ్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈసందర్భంగా ప్రత్యేక చొరవ తీసుకొని సీఎం సహాయ నిధి ద్వారా తమకు అందించిన ఆర్థిక సహాయానికి బాధిత కుటుంబాలు ఎమ్మెల్యే



చిరుమర్తి లింగయ్య గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, జడ్పీటిసి తరాల బలరామ్, నకిరేకల్ ఎంపిపి వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, వైస్ ఎంపిపి గడుసు కోటిరెడ్డి, ఎడ్ల పురుషోత్తంరెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, దాసరి సంజయ్, మంగదుడ్ల వెంకన్న, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# సుదర్శనక్రియతో ప్రశాంతత,ఏకాగ్రత

నార్కట్‌పల్లి, మార్చి 10 (ప్రభాతవార్త)
సుదర్శన క్రియతో మనసులో ప్రశాంతత, ఏకాగ్రత సాధ్యమవుతుందని ఆర్ట్ ఆఫ్ లివింగ్ నల్లగొండ శాఖ గురు డా॥శ్రీనివాస్. శుక్రవారం మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం, ఎన్ఎస్ఎస్, మరియు ఆర్ట్ ఆఫ్ లివింగ్ నల్లగొండ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు మరియు అధ్యాపకులకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ధ్యానం, సుదర్శన క్రియ పద్ధతులపై అవగాహన కల్పించారు. నిత్య సాధన ద్వారా ఒత్తిడి పిస్పృహ తదితర అవలక్షణాలను అధిగమించి ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా॥మద్దిలేటి,



డా॥సుధారాణి, ఐటిసి ఛానల్ ఏచూరి భాస్కర్, ఆర్ట్‌ఆఫ్ లివింగ్ నల్లగొండ శాఖ ప్రతినిధి గుండగోని జయశంకర్, డా॥వై.ప్రశాంతి, డా॥రామచంద్రు, మచ్చేందర్, నాగరాజు తదితర అధ్యాపకులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## చిన్నారులే ఉపాధ్యాయులైన వేళం




కట్టంగూర్, మార్చి 10 (ప్రభాతవార్త)
చిన్నారులు ఉపాధ్యాయులుగా మారి చక్కగా పాఠాలు బోధించి అందరిని అబ్బురపరిచారు. శుక్రవారం మండలంలోని రామచంద్రాపురంలోని ప్రాథమిక పాఠశాల యందు విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌గా నల్లమాద తన్వీష, జాయింట్ కలెక్టర్‌గా నందికొండ కావేరి, డిఈఓగా అనంతుల దివ్య, ఎంఈఓగా మహేశ్వరం మహర్షి, ప్రధానోపాధ్యాయులుగా రేకల అనిల్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ నీలం సాయిలు, ప్రధానోపాధ్యాయులు కొండ శంకర్‌గౌడ్, ఉపాధ్యాయినిలు జూలకంటి జ్యోతి, గుండగోని వసంత, నల్లమాద కల్పన, అంగన్‌వాడీ వర్కర్ బండారు సుజాత పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలే ఐసిఈయూ లక్ష్యం

నల్లగొండ అర్బన్, మార్చి 10 (ప్రభాతవార్త)



సేవా కార్యక్రమాలే ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ (ఐసిఈయూ) లక్ష్యమని ఐసిఈయూ నల్లగొండ యూనిట్ 2 అధ్యక్ష, కార్యదర్శులు పోలె లింగయ్య, వడ్త్య దీప్లానాయక్‌లు పేర్కొన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐసిఈయూ నల్లగొండ యూనిట్ 2 ఆధ్వర్యంలో పట్టణంలోని మహిళా సదన్‌లోని మహిళలకు పండ్లు, చీరలు, కుర్చీలు, ఇతర సామగ్రిని అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఐసిఈయూ నిరంతరం పేదలపక్షాన ఉండి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో అనితారాణి, సుశీలదేవి, యర్కల యాదయ్య, పెద్ది రమేష్, పి.శ్రీకాంత్, శాంతి సదన్ నిర్వాహకురాలు పిచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా - ఎంపిపి

నార్కట్‌పల్లి, మార్చి 10 (ప్రభాతవార్త)
పల్లెపహాడ్ గ్రామాన్ని అన్ని రంగాల్లో కూడా అభివృద్ధి పరుస్తానని నార్కట్‌పల్లి మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. గ్రామంలో మంచినీటి సరఫరా సరిగా లేదని ఆయనకు విన్నవించుకోగా తక్షణమే రూ.2.5లక్షలతో మంచినీటి పైపులైన్ల పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎస్సీ కాలనీలో కూడా ఇలాంటి సమస్య ఉండడంతో ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ అరుణ్ కుమార్ ను పిలిపించి తక్షణమే పనులు పూర్తి చేయాలనిఆదేశించారు. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి కాలనీలో కూడా నీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. దాదాపు అన్ని వీధుల్లో సిసి రోడ్లు కూడా వేయించడం పూర్తయిందని, మిగిలిన పనులు, అదే విధంగా మౌలిక సదుపాయాలను కూడా అందేలా చేస్తామని ఆయన అన్నారు. అనంతరం గ్రామంలో కలియతిరుగుతూ సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారాలను సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ కల్మకొలను రమేశ్ రెడ్డి, ఎంపిటిసి లక్ష్మయ్య, మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ సత్తెమ్మ, బెండల్‌పహాడ్ సర్పంచ్ శేఖర్ రెడ్డి, కన్నెబోయిన సైదులు, వార్డు సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## నమిల ఉన్నత పాఠశాలలో మహిళా దినోత్సవ వేడుకలు

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట మండలం నమిల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎ.శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎంపిపి గోపగాని బాలమనీ యాదగిరికి, మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు ఇంద్రపాల పుష్పకి, పాఠశాల స్వీపర్ సత్తమ్మకి పాఠశాల తరపున శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నమిల ఎంపీటీసీ మేక రాజిరెడ్డి, నేమిల సర్పంచ్ మేకల మమతా రమేష్, నేమిల గ్రామపంచాయతీ సెక్రటరీ కమటం సంపత్, పాఠశాల ఎస్ఎంపి చైర్మన్ పిడిషెట్టి సత్యనారాయణ, వార్డు సభ్యురాలు రేణుక, ఉపాధ్యాయులు ప్రసూన కుమారి, బగ్గారెడ్డి, హసనొద్దీన్, మల్లేశ తదితరులు పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. మహిళలు పురుషులతో సమానంగా విద్య, సాంకేతిక, సామాజిక, రాజకీయ రంగాలలో పురోగమిస్తున్నారనీ, ఇప్పటికీ మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను ఆందోళన కలిగించే అంశం అనీ, తగిన చర్యలు తీసుకుని, అందరం మహిళల అభ్యున్నతికి కృషి చేయాలని తెలియజేశారు.

## సామాజిక కార్యకర్త జెల్ల పరమేష్ సాయం

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట మండలం బేగంపేట గ్రామంలో మృతిచెందిన నిరుపేద కుటుంబానికి చెందిన పల్ల నర్సమ్మ కుటుంబానికి సామాజిక కార్యకర్త జెల్ల పరమేష్ గౌడ్ రూ.5వేలు నగదు సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో జెల్ల పరమేషన యువసేన సభ్యులు కనకయ్య, పవన్, రాజు, భవీన్ నగేష్, ఉప్పలయ్య, మచ్చేందర్, కర్ణాకర్, మనోహర్, రఫీ, సందీప్, అశోక, వెంకటేష్, నాగరాజు, ప్రసాద్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు జెల్ల పరమేష్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ స్వామివారిని దర్శించుకున్న మాజీ మంత్రి ఉమా మాధవరెడ్డి

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారిని మాజీ మంత్రి ఎలిమినేటి ఉమా మాధవరెడ్డి శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చకులు ఆశీర్వచనం చేయగా ఆలయ అధికారి రామ్మోహన్ అభిషేక లడ్డూ ప్రసాదం అందించారు.

## కన్నుల పండుగగా రథోత్సవం

*నాగారం 10 ప్రభాతవార్త*



నాగారం మండల పరిధిలోని ఫణిగిరి శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం రాత్రి రథోత్సవాన్ని కన్నుల పండుగగా జరిపించారు. ఈ సందర్భంగా రాముల వారి రథాన్ని రంగు రంగుల లైట్లతో అలంకరించి భక్తులు భక్తి శ్రద్ధలతో శ్రీరామ నామస్మరణం చేసుకుంటూ పుర వీధుల వెంట రథాన్ని లాగి మొక్కు తీర్చుకున్నారు. ఈ ఉత్సవాన్ని తిలకించడానికి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మెన్ ఆవుల సతీష్, వైస్ చైర్మెన్ మామిడి మల్లయ్య, డైరెక్టర్లు అంజయ్య, ఉపేందర్, ఉప్పలయ్య, రమేష్, శంకరమ్మ, పూజారి సంతోష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి వెండి కిరీటం బహుకరణ

*నార్కట్‌పల్లి, మార్చి 10 ప్రభాతవార్త*



మండలంలోని ఎ.పి.లింగోటం గ్రామంలోని హాసిని ఎస్టేట్స్ వాసవి శాండల్ కౌంటీ లో నూతనంగా నిర్మించి పున:ప్రతిష్టించిన శ్రీశ్రీ గోగులమ్మ అమ్మవారికి భక్తులు అనేక రూపాలలో కానుకలు సమర్పించి తమ మొక్కులను తీర్చుకున్నారు.గురువారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన, ధ్వజస్థంభ ప్రతిష్ఠాపన కార్యక్రమాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు అమ్మవారికి వెండి కిరీటం, పట్టు వస్త్రాలు, వడ్డాణం, తదితర కానుకలను సమర్పించారు.అమ్మవారికి కానుకలను సమర్పించిన వారిలో కలకోట శ్రీనివాస్ శోభ దంపతులు, మౌనిక దంపతులు, సంతోష్ తదితరులు ఉన్నారు.ఎస్టేట్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు చైర్మన్ కుంచారపు నవీన -రవి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆలయ ధ్వజస్థంభ ప్రతిష్ఠాపన మరియు విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలలో అనేక ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## యాదగిరిగుట్ట, రాజాపేటలలో రైతు దీక్షలు

*యాదగిరిగుట్ట/రాజాపేట ప్రభాతవార్త:*



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలో ఎమ్మార్వో ఆఫీస్ వద్ద శుక్రవారం రైతు దీక్ష నిర్వహించారు. రాష్ట్ర నాయకులు గుంటుపల్లి సత్యం మాట్లాడుతూ.. తెలంగాణలో ఇచ్చిన హామీలు ఎన్నో ఇచ్చి రైతు వెన్నుముక లాటిందని చెప్పి రైతుకు క్రరుగాసి వాత పెట్టె విధంగా కేసీఆర్ ప్రభుత్వం చేస్తుందన్నారు. రైతులు తెలంగాణలో వరి వేస్తే ఉరే అని చెప్పి రైతులను మోసం చేసి గద్దెక్కిన కేసీఆర్‌ను గద్దె దింప వలసిందిగా కోరారు. రైతులకు ఏకకాలంలో 24 గంటలు కరెంటు ఇస్తానని ధరణి ఫోర్టల్ పెట్టి అతని పబ్బం కట్టుకుని పోవడానికి అసైన్మెంట్ భూములను అతని ధగ చేసుకోవడానికి ధరణి పోర్టల పెట్టడం జరిగిందని, దీనివల్ల కొన్ని లక్షల మంది రైతు పోర్టల్ పెట్టడం వల్ల నష్టపోయారని రైతు పోర్టల్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 24 గంటలు కరెంటు రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇవన్నీ అమలుపరిచే వరకు భారతీయ జనతా పార్టీ దేనికైనా సిద్ధమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా రాష్ట్ర నాయకులు కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు గుంటుపల్లి సత్యం, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు తాళ్ల భాస్కర్‌రెడ్డి, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మగాని రాజమణి, జిల్లా నాయకులు కిషన్ నాయక్, జవహర్, రంగ, సత్యం, ఆకుల చంద్రమౌళి, కర్రే లక్ష్మయ్య, కర్రె శ్రీకాంత్, బల్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట తహసిల్దార్ ఆఫీస్ ముందు శుక్రవారం ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ.. ఈ ధర్నా కార్యక్రమం రైతుల కోసం రూ.1 లక్ష రుణమాఫీ చేయాలని, ఏకకాలంలో కేంద్ర ప్రభుత్వము అమలు చేస్తున్న పసల్ భీమా యోజన పథకాన్ని రైతాంగానికి అందించి ఆదుకోవాలని, వ్యవసాయ రంగానికి 24 గంటల కరెంటు ఇవ్వాలని, అదేవిధంగా వ్యవసాయ పనిముట్లు సబ్సిడీ కింద రైతన్నలకు ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలని కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ధర్నా చేశారు. తహసిల్దార్ రవికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా అధ్యక్షులు మేడబోయిన శివరాములు, చిగుళ్ల బీరప్ప, సీనియర్ నాయకులు డిడి సత్యనారాయణ, ఊట్కూర్ అశోక్ గౌడ్, బాల్రెడ్డి, నాగరాజు, నర్సింగరావు, శంకర్, కాసోజు సంపత్, మల్లేష్, లక్ష్మయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎంపీటీసీ ఆర్థిక సాయం

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట మండలం రఘునాథపురంలో ఇటీవలన బల్ల బిక్షపతి భార్య అనారోగ్యంతో మృతి చెందగా ఆ కుటుంఆన్ని ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్ శుక్రవారం పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో బల్ల యదేష్, చల్లురు పోచయ్య, గోలి ఉదయ్, సామల పరమేష్, గంగ శివ, భోగ మురళి, బల్ల సుదర్శన్, బల్ల దేవదాస్ తదితరులు పాల్గొన్నారు. ఎంపీటీసీకి బాధిత కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు.

## ధరణిని రద్దు చేయాలి..రుణమాఫి అమలు చేయాలి

*నార్కట్‌పల్లి, మార్చి 10 ప్రభాతవార్త*



రైతులను ఇక్కట్ల పాలు చేస్తున్న ధరణి పోర్టల్‌ను వెంటనే రద్దు చేయడంతో పాటు రైతులకు రుణ మాఫిలను కూడా వెంటనే అమలలు చేయాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కొరివి శంకర్ డిమాండ్ చేశారు.బిజెపి పిలును మేరకు ఆ పార్టీ మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు గంట్ల యాదగిరి రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మండల తహశిల్దార్ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన ధర్నాలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చేస్తామన్న అని ్న హామీలను వెంటనే పూర్తి చేయాలని, రైతుల ఓట్లు వేయించుకుని వారిని మోసం చేయడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు.కార్యక్రమంలో మండల పార్టీ బాధ్యులు మునుకుంట్ల గణేష్, సీనియర్ సిటిజెన్ కన్వీనర్ ఎళోల్వాయి భాస్కర్‌రావు, నడింపల్లి శ్రవణ్, అంతటి రవి, శ్రీమన్నారాయణ, రావుల తిరుమలేశ్, రూపాని సతీష్, మండల నాయకులు గాయం దామోదర్ రెడ్డి, పబ్బు నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

## నిధుల కేటాయింపు పట్ల హర్షం

*నార్కట్‌పల్లి, మార్చి 10 ప్రభాతవార్త*

ఏటా అయ్యప్ప దర్శనానికి లక్షలాదిగా తెలంగాణ ప్రజలు కేరళకు వెళుతూ సౌకర్యాలు సరిగా లేక ఇబ్బందుల పాలవుతున్నందున వారికి సరైన వసతి కల్పించేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ విశ్రాంతి భవనం, వసతి గృహ నిర్మాణం కొరకు 25 కోట్ల నిధులను కేటాయిస్తూ రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో తెలపడం పట్ల అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి కేంద్ర కమిటీ పక్షాన ముఖ్యమంత్రి కేసార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ విషయమై తమను కలిసేందుకు అనుమతించాలని కోరుతూ భవన నిర్మాణాన్ని త్వరిత గతిన చేపట్టాలని ఆ సమితి సెంట్రల్ కమిటి అధ్యక్షులు రాజు దేశ్‌పాండే , జనరల్ సెక్రటరీ కొండ దేవయ్య, రాష్ట్ర అధ్యక్షులు ఒరుగంటి వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శి పెందోట సోము, పజ్జూరి యాదయ్య, స్టేట్ ఆర్గనైజింగ్ కమిటి సభ్యులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ కతజ్ఞతలు తెలిపారు.

## మహాశివుని ఆశీస్సులు ఉండాలి

*నార్కట్‌పల్లి, మార్చి 10 ప్రభాతవార్త*



మండలంలోని అన్ని పాఠశాలల సమస్యలను పరిష్కరిస్తూ అందరికీ అన్ని వేళలా అందుబాటులో ఉండే మండల విద్యాధికారి కుకుట్ల నర్సింహ్మకు మహాదేవుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుతూ చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి చిత్రపటాన్ని అందజేశారు గ్రామ సర్పంచ్ మల్ల బాలకృష్ణ.గురువారం ఆయన జన్మదినం సందర్భంగా స్వామి వారి చిత్రపటాన్ని అందజేసి కేక్ చేయించి ఉభాకాంక్షలు తెలిపారు.ఆయన వెంట వంపు శివ, దాసోజు కోటి, గబ్బర్,చెదురువల్లి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే త్యాగం అజరామరం

*నార్కట్‌పల్లి, మార్చి 10 ప్రభాతవార్త*



సమాజానికి సావిత్రి బాయి పూలే త్యాగం నిత్యస్ఫూర్తి దాయకం, అజరామరం అని మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా॥మద్దిలేటి అన్నారు.శుక్రవారం సావిత్రి బాయి పూలే వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ఆమయన మాట్లాడుతూ అట్టడుగు పొరల్లో, మురికివాడల్లో మగ్గుతున్న జీవితాలకు జ్ఞాన గంధాన్ని అద్దిన దార్శనికురాలని ఆమెను కొనియాడారు.సమాజంలో ఉన్న సమస్త దరిద్రాలను అక్షరం అనే ఆయుధంతో యుద్ధ గీత రచనకు పునాది పూలే దంపతులని ఆయన కీర్తించారు.కార్యక్రమంలో డా॥సుధారాణి, మల్లం మహేశ్ తదితరులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వైద్య విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి

### -తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.లక్ష్మణ్

బీబీనగర్, మార్చి 10 (ప్రభాతవార్త

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్‌లోని ఎయిమ్స్ కళాశాల విద్యార్థులు కష్టపడి కాకుండి ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.లక్ష్మణ్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎయిమ్స్ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన మూడో వార్షికోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కళాశాల విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. యాదాద్రి భువనగిరి జిల్లా వాసిగా కళాశాల వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు చట్టాల పట్ల అవగాహన ఉండాలని, కళాశాలలో విద్యార్థులు స్నేహ భావంతో ఉండాలని కోరారు. అనంతరం ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ బాటియాతో మూడో వార్షికోత్సవం సంబంధించిన మ్యాగజైన్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనపర్చిన వైద్య విద్యార్థులకు మెడల్స్‌తో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఎయిమ్స్ ఆవరణలో ఉన్న ఆంజనేయ స్వామి స్వామిని ప్రతి ఒక్కరు పూజిద్దాం ఎయిమ్స ఆస్పత్రికి, మన అందరికి అండగా ఉంటారు అని జస్టిస్ లక్ష్మణ్ గుర్తు చేయడం పట్ల ఆయనకు ఉన్న భక్తిని వ్యక్తం చేశారు. అంతకు ముందు వార్షికోత్సవ వేడుకలు జ్యోతి




ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ బాటియా గత మూడు సం.రాల కాలంలో నిర్వహించిన అభివృద్ధి పనులు రానున్న రోజుల్లో చేపట్టనున్న పనుల గురించి వివరించారు. ఎయిమ్స్ భవన నిర్మాణానికి రూ.1056 కోట్లు నిధులు మంజూరు కాగా మొదటి విడతలో రూ.312 కోట్లతో పనులు మొదలు పెట్టినట్లు ఆయన తెలిపారు. రానున్న రెండేళ్లల్లో పూర్తి స్థాయిలో ఎయిమ్స్ పేద ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ బాటియా, డీన్ రాహుల్ నారంగ్, మెడికల్ సూపరిండెంట్ నిరజ్ అగర్వాల్, ఈవెంట్ మేనేజింగ్ నోడల్ అధికారి మహేశ్వర్‌రెడ్డి, డా॥శ్యామల, అపర్ణ, మధులత, వైద్య విద్యార్థులు తదితరులున్నారు.

## సస్యశ్యామలం కానున్న తుర్కపల్లి, బొమ్మలరామారం మండలాలు

తుర్కపల్లి ప్రభాతవార్త :

కొండపోచమ్మ సాగర్ నుండి తుర్కపల్లి ప్రధాన కాలువ ద్వారా తుర్కపల్లి, బొమ్మలరామారం మండలాలకు సాగునీరుతో రెండు మండలాలు సస్యశ్యామలం కానున్నాయని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం దామరకుంట రెగ్యులేటర్ వద్ద తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డితో కలిసి కాలువలోకి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నీటిని కాలువ ద్వారా రెండు మండలాలలో 868 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందని, 20 చెరువులను నింపవచ్చునని అన్నారు. ప్రతి గుంట సాగుభూమికి సాగు జలాలు అందించే లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో 2020లోనే తుర్కపల్లి ప్రధాన కాలువ అందుబాటులోకి వచ్చిందని, ఈ కాలువ గజ్వేల్ నియోజకవర్గంలోని శివారు వెంకటాపూర్ వద్ద ప్రారంభమై దమరకుంట నుండి ఓటి కాలువ ద్వారా ఆలేరు నియోజకవర్గంలోని తుర్కపల్లి మండలంలోని 14 గ్రామాల చెరువులలోకి సాగు జలాలు, అక్కడ నుండి బొమ్మలరామారం మండలంలోకి 3 ఓటిల ద్వారా 14 చెరువులను, 32.8కిలో మీటర్లు ప్రవహించి ప్రస్తుతం ఈ కాలువ ద్వారా రెండు మండలాలలో 1285 ఎకరాలకు ఆయకట్టు సాగులోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్, తుర్కపల్లి ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్, బొమ్మలరామారం, ఎంపీపీ సుధీర్ రెడ్డి, మర్కుక్ ఎంపీపీ పాండు గౌడ్, మర్కుక్ జెడ్పీటీసీ మంగమ్మ రాంచంద్రం, తుర్కపల్లి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, బొమ్మలరామారం మండల పార్టీ అధ్యక్షుడు పోలగోని వెంకటేష్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నర్సింహారెడ్డి, వైస్ చైర్మన్ కొండ్ర ముత్యాలు, ఎంపీటీసీ పలుగుల నవీన్‌కుమార్, సర్పంచులు పోగుల ఆంజనేయులు, నాంసాని సత్యనారాయణ, దొంకెని మల్లేష్, శ్రీనివాసరెడ్డి, వెన్నుకూచి రామ్మోహన్ శర్మ, నాగారం మహేందర్, సాగర్ల వాణి పరమేష్, మంజుల మహేందర్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బద్దు నాయక్, పత్తిపాటి మంజుల, నాయకులు పూలపల్లి వెంకటేష్, సింగం వెంకటేశం, చాడ కరుణాకర్‌రెడ్డి, నల్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## ఇండ్ల స్థలాలు ఇప్పించాలని ఎంపి ఉత్తమ్‌కు నిరుపేద మహిళల విజ్ఞప్తి

నేరేడుచర్లటౌన్ మార్చి 10 (ప్రభాతవార్త



నేరేడుచర్ల మున్సిపాలిటీలోని ప్రభుత్వ స్థలాలలో ఇండ్లస్థలాలు ఇప్ ్పించాలని నిరుపేదల సంఘం మహిళలు నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు. నేరేడుచర్లలోని ప్రధాన కూడలి వద్ద నిరుపేదల సంఘం ఆధ్వర్యంలో ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. నల్లగొండ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఒక ప్రైవేట్ కార్యక్రమానికి హాజరు అయ్యేందుకు నేరేడుచర్లకు రాగా రిలే దీక్ష శిబిరాన్ని గమనించి సంఘీభావం తెలిపారు. నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో సర్వేనెం.243, 244, 250, 253, 358, 479లలో ప్రభుత్వ భూమిని గుర్తించినప్పటికీ ఇండ్ల స్థలాలు మంజూరు చేయలేదని ఎంపి దృష్టికి తీసుకురాగా జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎంపి వెంట కౌన్సిలర్లు బచ్చలకూరి ప్రకాష్, బైరెడ్డి జితేందర్‌రెడ్డి, రణపంగ నాగయ్య, బెట్టెతం డా సర్పంచ్ మాళోతు మోతీలాల్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచకొండ అజయ్, గజ్జల కోటేశ్వరరావు,పా ందునాయక్, మచ్చ శ్రీను, రామకృష్ణ, సైదానాయక్, నిరుపేద సంఘం ప్రతినిధులు వాసా వల్లయ్య, వాసా కరు ణాకర్, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

మద్దిరాల, మార్చి 10, (ప్రభాతవార్త:



జిల్లా ఎస్పీ ఎస్ రాజేంద్రప్రసాద్ ఆదేశాల మేరకు షీ టీమ్స్ ఇంచార్జి సూర్యాపేట డీఎస్పీ పరికే నాగభూషణం ఆధ్వర్యంలో మద్దిరాల పోలీస్ స్టేషన్ ఎస్ఐ వెంకన్న సహకారంతో చేసిన కస్తూర్బా గాంధీ కళాశాల, పాఠశాల నందు షీ టీమ్స్ గురించి, సైబర్ నేరాలపై అవగాహన, మానవ అక్రమ రవాణా గురించి, మహిళలు, పిల్లలు భద్రత గురించి, పోలీస్ కళాబృందం షీ టీమ్స్ ద్వారా అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పోలీస్ కళాబృందం చేత షీ టీమ్స్ మహిళల భద్రత రక్షణ, మానవ అక్రమ రవాణా, లింగ వివక్షత గురించి, 100 డైల్ గురించి, సోషల్ మీడియా ఓటిపి (ఫ్రాడ్స్, సైబర్ నేరాల గురించి టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించి, సెల్‌ఫోన్ వలన కలిగే అనర్థాల గురించి, విద్యార్థులు చెడువెసనాల బారిన పడకుండా లాంటి అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ నర్సింగ్ వెంకన్న, సూర్యాపేట షీటీం ఏఎస్ఐ పాండు నాయక్, కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపల్ తేజశ్రీ, షీ టీం సిబ్బంది కానిస్టేబుల్ శివరం, పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, సురేష్‌యాదవ్, నారాయణరెడ్డి, కళాబృందం, ఇంచార్జి, ఎల్లయ్య, గోపయ్యవారి, గురి లింగం, నాగార్జున, కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## నాబార్డు గ్రామీణ మేళా ప్రారంభించిన సహాయక కలెక్టర్ ఖుష్బూ గుప్తా

శ్రీప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :




స్వయం సహాయక బృందములు తయారు చేసిన ఉత్పత్తులు, గ్రామాలలో హస్త కళాకారులు, చేనేత కళాకారులు మరియు వివిధ రకములైన గ్రామీణ ఉత్పత్తులు వారు నేరుగా అమ్ముకొనుటకు నాబార్డు, నల్లగొండ జిల్లా కార్యాలయము వారు సమ్మిడి వీరారెడ్డి కళ్యాణ మండపము, మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన నాబార్డు గ్రామీణ మేళాను సహాయక కలెక్టర్ ఖుష్బూగుప్తా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ గ్రామాలలో తయారు చేసిన ఉత్పత్తులు నేరుగా అమ్ముకొనుటకు ఈ గ్రామీణ మేళా ఒక మంచి వేదిక అని కొనియాడారు. ఈ ప్రారంభోత్సవములో నాబార్డు జిల్లా అధికారులు సత్యనారాయణ, వినయ్‌కుమార్, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రామిక్, ఆంధ్రప్రదేశ్ గ్రామీన వికాస్ బ్యాంక్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్‌సి కార్పోరేషన్ ఈడి

తిరుమలగిరి 10 (ప్రభాతవార్త



తిరుమలగిరి మండలంలోని బండ్లపల్లి, గుండెపురి గ్రామాలలో పల్లె ప్రకృతి వనాలను పాఠశాలలను ఎస్‌సి కార్పోరేషన్ ఈడి శిరీష శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. గ్రామాలలో పెంచుతున్న పల్లె ప్రకృతి వనాలను పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పల్లె ప్రకృతి వనాలలో మొక్కలను ఎప్పటికప్పుడు నీరు అందించి కాపాడాలని సూచించారు. పిల్లలకు మెను ప్రకారం భోజనం అందించాలని సూచించారు.

## సావిత్రిబాయి పూలే వర్ధంతి

తిరుమలగిరి 10 (ప్రభాతవార్త



తిరుమలగిరి మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో పూలే అధ్యయన వేదిక, బిసి సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా సామాజిక తెలంగాణ మహా సభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళల అభివృద్ధి కోసం ఆమె ఎనలేని కృషి చేసిందని విద్య ద్వారానే ప్రతి ఒక్కరూ అనేక రంగాలలో ముందుకెళ్తారని చెప్పి విద్య ద్వారానే సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని చెప్పి పాఠశాలలను స్థాపించి ఎంతో మందికి విద్యను అందించిన గొప్ప సంఘ సంస్కర్త తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు, ఎంఎస్‌పి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కందుకూరి సోమయ్య, పత్తేపురం యాదగిరి, శ్రీకాంత్‌గౌడ్, కృష్ణమూర్తి, కాసాని శ్యామ్ యాదవ్, చంటి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.